RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 315 మంగళవారం 17 - 06 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2

## కేటీఆర్‌కు
# 7 గంటల పాటు 60 ప్రశ్నలు



- ప్రశ్నలు సంధించిన ఏసీబీ అధికారులు!
- ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్ పై ఆరోపణలు
- ఏసీబీ సుదీర్ఘ విచారణ
- హెచ్ఎండీఏ నిధుల దుర్వినియోగంపైనే ప్రధానంగా ప్రశ్నలు
- ఎఫ్ఈవోకు నిధులు బదిలీ చేశా, లబ్ధి పొందలేదన్న కేటీఆర్

ఫార్ములా-ఈ కార్ రేస్ నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచారణ సోమవారం ముగిసింది. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆయనను దాదాపు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఉదయం ప్రారంభమైన విచారణలో సుమారు 60 ప్రశ్నలను కేటీఆర్‌పై సంధించినట్లు సమాచారం.

- మిగతా 2 లో

## తెలంగాణ ప్రభుత్వం
# రైతులకు శుభవార్త!

- నేటి నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ
- మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి
- సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలని మంత్రులకు సూచన
- స్థానిక సంస్థల ఎన్నికల గురించి కూడా ముఖ్యమంత్రి చర్చ
- జిల్లా నేతలతో ఇన్‌ఛార్జ్ మంత్రులు సమన్వయం చేసుకోవాలని ఆదేశం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు శుభవార్తను అందించింది. నేడు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేయనుంది. మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల గురించి కూడా ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లా నేతలతో ఇన్‌ఛార్జ్ మంత్రులు సమన్వయం చేసుకోవాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో

- మిగతా 2 లో

# అన్నదాతల ఖాతాల్లో రైతుభరోసా డబ్బులు

### రేపటి నుంచి రైతుభరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం
### మంత్రులతో సమావేశంతర్వాత సీఎం నిర్ణయం

రైతన్నలకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. రేపటి నుంచి రైతుభరోసా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రులతో సమావేశం తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా మంత్రులతో సీఎం చర్చించారు. జిల్లా నేతలతో ఇన్‌ఛార్జి మంత్రులు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు.



## చంద్రబాబు గారూ
# జూనియర్ ఎన్టీఆర్ ఇక రాడు కదా



- లోకేశ్‌కు బాధ్యతలు అప్పగించండి
- ఒవైసీ సంచలన వ్యాఖ్యలు
- చంద్రబాబు, లోకేశ్ ఎంఐఎం అధినేత అసద్ తీవ్ర వ్యాఖ్యలు
- టీడీపీలో జూనియర్ ఎన్టీఆర్ అంశాన్ని లేవనెత్తిన ఒవైసీ
- ఏపీ రాజకీయాల్లో ఒవైసీ కామెంట్స్‌తో కొత్త చర్చ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయాల నుంచి విరమించుకుని, ఆయన కుమారుడు, ప్రస్తుత మంత్రి నారా లోకేశ్ కు బాధ్యతలు అప్పగించాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంచలన సూచన చేశారు. ఆదివారం రాత్రి కర్నూలు జిల్లా ఆదోనిలో జరిగిన ఒక బహిరంగ సభలో ఒవైసీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆదోనిలో జరిగిన సభలో ప్రసంగించిన అసదుద్దీన్ ఒవైసీ, ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. "చంద్రబాబు నాయుడు గారూ, మీకు చెబుతున్నా, మీరు లోకేశ్ భవిష్యత్తును (రాజకీయంగా) నాశనం చేస్తున్నారు. మీ తర్వాత ఎలాగైనా మీ కొడుకే కదా (వారసుడిగా) బాధ్యతలు స్వీకరిస్తాడు జూనియర్ ఎన్టీఆర్ రాడు కదా? మీరు లోకేశ్ ను గందరగోళంలో పడేస్తున్నారు" అని ఒవైసీ అన్నారు. చంద్రబాబు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేశారని గుర్తుచేస్తూ,

- మిగతా 2 లో

## ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం.. ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ ఆందోళన



- సైప్రస్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలెడెస్‌తో ద్వైపాక్షిక అంశాలపై చర్చలు
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై ఇరువురు నేతల ఆందోళన
- ప్రధాని మోదీకి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం ప్రదానం
- రక్షణ, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో సహకారంపై దృష్టి

పశ్చిమాసియాలో, ముఖ్యంగా ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల పట్ల భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలెడెస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంతో పాటు యూరప్‌లో నెలకొన్న సంఘర్షణలు కూడా వారి చర్చల్లో ప్రస్తావనకు వచ్చాయి. ఎలాంటి సమస్యనైనా చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవడమే

- మిగతా 2 లో

## శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



- వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులు, ఏపీ మంత్రులు అనగాని సత్య ప్రసాద్,టీజీ భరత్‌లతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించారు
- దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు

శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ దర్శించుకున్నారు. వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులు, ఏపీ మంత్రులు అనగాని సత్య ప్రసాద్,టీజీ భరత్‌లతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

- మిగతా 2 లో

# వరల్డ్ రికార్డుకు 'రెడీ'

- విశాఖలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం
- యోగాంధ్ర కార్యక్రమంపై చంద్రబాబు సమీక్ష
- సుమారు ఐదు లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- ప్రపంచ రికార్డు లక్ష్యంగా భారీ యోగా కార్యక్రమం
- రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశం
- ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన ముఖ్యమంత్రి
- అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం





యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో నిరంతర యోగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఈ నెల 21న నిర్వహించనున్న 'యోగాంధ్ర' అంతర్జాతీయ యోగా

- మిగతా 2 లో

## చంద్రబాబు వాడే హెలికాప్టర్‌లో సాంకేతికలోపం



- పర్యటన రద్దు చేసుకున్న కేంద్ర మంత్రి
- కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ఏపీ పర్యటనలో అవాంతరం
- తిరుపతి నుంచి కృష్ణపట్నం వెళ్లే హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య
- సీఎం చంద్రబాబు కూడా ఇదే హెలికాప్టర్ వినియోగం

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో స్వల్ప అపశ్రుతి చోటుచేసుకుంది. ఆయన ప్రయాణించాల్సిన హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో కృష్ణపట్నం పర్యటన రద్దు అయింది. ఈ హెలికాప్టర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా తన జిల్లా పర్యటనల కోసం తరచుగా

- మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

# రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త!

మొదటిపేజీ తరువాయి

సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న 34 వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల రాష్ట్రంలోని 26 వైద్య కళాశాలల్లో ఉన్న సౌకర్యాలపై జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ సమీక్ష నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.రాష్ట్రంలోని పలు మెడికల్ కళాశాలల్లో సదుపాయాల కొరత ఉందని గుర్తించిన జాతీయ వైద్య మండలి, ఈ విషయంపై వివరణ ఇచ్చేందుకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ)లను ఈ నెల 18న ఢిల్లీకి రావాలని ఆదేశించింది. సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ కూడా వర్చువల్ విధానంలో ఈ సమావేశంలో పాల్గొనాలని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కళాశాలల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితిని అంచనా వేసి, నివేదిక సమర్పించడానికి అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.ఆయా కళాశాలల్లో అవసరమైన అన్ని వసతులను రాబోయే మూడేళ్లలో సమకూర్చాలని సీఎం స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, అనుమతుల వివరాలను తనకు అందజేస్తే, కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో మాట్లాడి వాటిని త్వరితగతిన మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటానని రేవంత్ రెడ్డి అధికారులకు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ



"నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఒక ఆప్షనల్ సబ్జెక్టుగా నేర్పించాలి. జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి మంచి డిమాండ్ ఉంది, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. వైద్య, విద్య శాఖలకు సంబంధించిన అంశాలపై ప్రతి నెలా మూడో వారంలో తప్పనిసరిగా సమీక్షా సమావేశం నిర్వహించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

# చంద్రబాబు వాడే హెలికాప్టర్‌లో సాంకేతికలోపం



వినియోగిస్తుండటం గమనార్హం.ఈ ఘటన నేపథ్యంలో ముఖ్యమంత్రి, ఇతర వీవీఐపీలు ఉపయోగించే హెలికాప్టర్ల భద్రత, సాంకేతిక అంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని డీజీపీ సంబంధిత అధికారులను ఆదేశించారు.వివరాల్లోకి వెళితే, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, ఆయన తిరుపతి నుంచి కృష్ణపట్నం పోర్టు సందర్శనకు వెళ్లాల్సి ఉంది. ఇందుకోసం అధికారులు ప్రత్యేక హెలికాప్టర్‌ను ఏర్పాటు చేశారు. అయితే, తిరుపతిలో హెలికాప్టర్ ఎక్కిన తర్వాత సాంకేతిక సమస్య ఉన్నట్లు సిబ్బంది గుర్తించారు.ఈ విషయాన్ని కేంద్రమంత్రి భద్రతా సిబ్బందికి తెలియజేశారు. ప్రయాణానికి సురక్షితం కాదని భావించడంతో, పీయూష్ గోయల్ తన కృష్ణపట్నం పర్యటనను రద్దు చేసుకున్నారు. అనంతరం ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తిరిగి వెళ్లారు.

# కేటీఆర్‌కు 7 గంటల పాటు 60 ప్రశ్నలు



ఫార్ములా-ఈ కేసులో ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించడం ఇది రెండోసారి.ఎఫ్ఈవో (ఫార్ములా ఈ ఆపరేషన్స్) కంపెనీ ప్రతినిధులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా దర్యాప్తు అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారని సమాచారం. ప్రధానంగా హెచ్ఎండీఏ నిధుల దుర్వినియోగం, రాష్ట్ర మంత్రివర్గ ఆమోదం లేకుండా నిధులను ఎలా మళ్లించారన్న అంశాలపై ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు.ఏసీబీ ప్రశ్నలకు కేటీఆర్ సమాధానాలు చెప్పారు. హెచ్ఎండీఏ నిధులను ఎఫ్ఈవో సంస్థకు నిబంధనల ప్రకారమే పంపామని, ఈ వ్యవహారంలో తాను వ్యక్తిగతంగా ఎలాంటి లబ్ధి పొందలేదని ఆయన అధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. అగ్రిమెంట్ల వ్యవహారమంతా అధికారులే చూసుకున్నారని, స్పాన్సర్లు చివరి నిమిషంలో వెనక్కి తగ్గడంతో హెచ్ఎండీఏ నిధులతో ఫీజులు చెల్లించాల్సి వచ్చిందని కేటీఆర్ వివరించినట్లుగా తెలుస్తోంది.

# చంద్రబాబు గారూ జూనియర్ ఎన్టీఆర్ ఇక రాడు కదా



"మీరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు 5 సంవత్సరాలు పనిచేశారు. అది చాలు. ఇప్పుడు మీ కుమారుడి విషయం చూసుకోండి (బాధ్యతలు అప్పగించండి)" అని ఒవైసీ వ్యాఖ్యానించారు.ం

# శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



దర్శనం అనంతరం ఆలయ రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, టీటీడీ క్యాలెండర్ స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయం వెలుపల కేంద్ర మంత్రి పియూష్ గోయల్ మీడియాతో మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శనం చాలా బాగా జరిగిందని, అద్భుతంగా ఉందని కొనియాడారు. దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేశం, సమాజం అభివృద్ధి చెందాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలియజేశారు. వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్రప్రభుత్వం వేస్తున్న అడుగులు విజయం సాధించాలని, విశ్వగురువుగా భారతదేశం ఎదగాలని స్వామివారిని ప్రార్థించానని పేర్కొన్నారు.

# ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం.. ఉద్రిక్తతలపై ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన

మొదటిపేజీ తరువాయి



మార్గమని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు.గతంలో 'ఆపరేషన్ సిందూర్' సమయంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ సాగించిన పోరాటానికి సైప్రస్ మద్దతు పలికినందుకు ఆ దేశ అధ్యక్షుడికి ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైప్రస్‌లో పర్యటిస్తున్నారు. ఆదివారం సాయంత్రం లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలెడెస్ సాదర స్వాగతం పలికారు. రెండు దశాబ్దాల తర్వాత భారత ప్రధాని ఒకరు సైప్రస్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీకి సైప్రస్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ 3'ను అందించి గౌరవించింది.


**ద్వైపాక్షిక సంబంధాలకు నూతనోత్తేజం**

ఇరు దేశాల అధినేతలు ద్వైపాక్షిక సంబంధాలు, పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంపై వారు దృష్టి సారించినట్లు ప్రధానమంత్రి మోదీ వెల్లడించారు."ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలనపై ఇరు దేశాలకు ఉన్న పరస్పర విశ్వాసమే మన సంబంధాలకు బలమైన పునాది" అని మోదీ పేర్కొన్నారు. ఈ పర్యటన ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించడానికి సువర్ణావకాశమని ఆయన అభివర్ణించారు. సైప్రస్‌కు భారత్ అత్యంత విశ్వసనీయమైన మిత్రదేశమని అన్నారు.త్వరలో యూరోపియన్ యూనియన్ (ఈయూ) అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న సైప్రస్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. సైప్రస్ నాయకత్వంలో ఈయూతో భారత్ సంబంధాలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లభించేందుకు సైప్రస్ తన వంతుగా ఈయూ సభ్యదేశాల మద్దతు కూడగడుతుందని ఆశిస్తున్నట్లు మోదీ తెలిపారు.సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపైనా ఇరు నేతలు చర్చించారు. సైప్రస్‌లో యోగా, ఆయుర్వేదాలకు ఆదరణ పెరుగుతుండటం పట్ల మోదీ సంతోషం వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా భారత్‌లో పర్యటించాలని సైప్రస్ అధ్యక్షుడిని మోదీ ఆహ్వానించారు. భారతీయులకు సైప్రస్ ఒక మంచి పర్యాటక కేంద్రంగా ఉందని, ఇరు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులను ప్రారంభించే అంశంపై కూడా చర్చలు జరిగాయని ప్రధానమంత్రి మోదీ వెల్లడించారు.

# వరల్డ్ రికార్డుకు ' రెడీ '

మొదటిపేజీ తరువాయి

దినోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.సమీక్షకు ముందు, ముఖ్యమంత్రి చంద్రబాబు యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఆర్కే బీచ్‌ను సందర్శించి, జిల్లా అధికారులతో మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు. వీఐపీల భద్రత, ఇతర ముఖ్యమైన అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.ఇక సమీక్ష సమావేశంలో, యోగా దినోత్సవ ఏర్పాట్లకు సంబంధించి స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.ఈ నేపథ్యంలో ఆర్కే బీచ్‌తో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన ఏర్పాట్లను ముఖ్యమంత్రి చంద్రబాబు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. యోగాంధ్ర 2025 నోడల్ అధికారి ఎంటీ కృష్ణబాబు... యోగా దినోత్సవం కోసం చేసిన ఏర్పాట్లను ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే, బీచ్ రోడ్డు వెంబడి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని విశాఖ జిల్లా కలెక్టర్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు.భద్రతాపరమైన అంశాలపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ, "పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి" అని తెలిపారు.పర్యవేక్షణ బాధ్యతలను సెక్రటేరియట్ యూనిట్ సిబ్బందికి అప్పగించాలని, క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీతనం ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. "యోగా నిర్వహణలో మనం ఒక కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మంది ఒకే ప్రాంతంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం" అని చంద్రబాబు వెల్లడించారు."ఉదయం నుంచి నేను ఒకసారి కార్యక్రమ స్థలానికి వెళ్లి అన్ని ఏర్పాట్లను పరిశీలించాను. వర్షం వస్తుందనే అంచనాలతో, అనుకోని పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నాం" అని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొంటారని అంచనా వేస్తున్నామని, ఎంతమంది వచ్చినా వారికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గత నెల రోజులుగా లేదా కొద్ది రోజులుగా ఈ కార్యక్రమం కోసం సాధన చేసిన వారందరూ ఇందులో పాలుపంచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.పాల్గొనేవారి సౌకర్యార్థం విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు సీఎం వివరించారు. "మొత్తం 34 బారికేడ్లను ఏర్పాటు చేశాం. ప్రతి బారికేడ్‌లో వెయ్యి మంది ఉండేలా స్పష్టమైన మ్యాపింగ్ తయారుచేశాం. వారికి సహాయంగా వాలంటీర్లను, కోచ్‌లను నియమించాం. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు వైద్యులను కూడా అందుబాటులో ఉంచాం" అని చంద్రబాబు తెలిపారు. పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి వంద మందికి ఒక టాయిలెట్ చొప్పున ఏర్పాటు చేశామని, గతంలో వెయ్యి మందికి ఒకటిగా పొరపాటున చెప్పిన దానిని సవరించుకుంటున్నట్లు స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి



ఈవెంట్‌లో పాల్గొనేందుకు వచ్చేవారికి వాహన సౌకర్యాలు, వారు ఎప్పుడు బయలుదేరాలి, ఎప్పుడు కార్యక్రమ స్థలానికి చేరుకోవాలనే విషయాలపై కూడా ముందుగానే స్పష్టత ఇచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా 22 అంశాలలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లేదా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నామని, దాదాపు 22 రికార్డులు వచ్చే అవకాశం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "ఈ రికార్డులను కూడా నమోదు చేయడం కోసం ముందుకు పోతున్నాం" అని చంద్రబాబు వివరించారు. మొత్తం మీద, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు 607 సచివాలయాల సిబ్బంది హాజరవుతున్నారని, వారిని సమన్వయం చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనే వారితో ముందుగా మాక్ యోగా నిర్వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమం జరిగే రోజు ఉదయం 6:30 గంటల నుంచి 8:00 గంటల వరకు ఈ మాక్ యోగా నిర్వహించాలని స్పష్టం చేశారు.ప్రధానమంత్రితో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందున భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, సామాన్య ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు వచ్చేవారి వాహనాల పార్కింగ్ కోసం చేసిన ఏర్పాట్ల గురించి కూడా సీఎం ఆరా తీశారు. ఆర్కే బీచ్‌లోని ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్‌కు వెళ్లి అక్కడ కూడా ఏర్పాట్లను పర్యవేక్షించారు.


# ఇజ్రాయెల్ అణు దాడి చేస్తే పాక్ రంగంలోకి దిగుతుంది

### ఇరాన్ జనరల్ సంచలన కామెంట్స్

### 'ఇరాన్‌కు మద్దతుగా ముస్లీం దేశాలన్నీ ఏకమవ్వాలని పాక్ విజ్ఞప్తి'

### తుర్కియే, సౌదీ, పాకిస్థాన్ ఇతర దేశాలతో ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటుచేయాలి: మొహసిన్





ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతల వేళ ఇరాన్ (ఐఆర్‌జీసీ) జనరల్ మొహసిన్ రెజాయి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ అణు బాంబుతో దాడి చేస్తే పాకిస్థాన్ రంగంలోకి దిగుతుందని హెచ్చరించారు. ఇరాన్‌పై దాడికి ప్రతిగా ఇజ్రాయెల్‌పై పాకిస్థాన్ అణుబాంబు వేస్తుందని తెలిపారు. దీనిపై పాక్ అధికారిక ప్రకటన చేయనప్పటికీ గతంలో ఇరాన్‌కు పలుమార్లు మద్దతు తెలపడంతో ఈ వ్యాఖ్యలు నిజమనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల వేళ ఇరాన్ సంచలన ఆరోపణలు చేసింది. తమ దేశంపై ఇజ్రాయెల్ అణుబాంబును ప్రయోగిస్తే పాకిస్థాన్ రంగంలోకి దిగుతుందని హెచ్చరించింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ అణుదాడికి పాల్పడితే ప్రతిగా పాకిస్థాన్ ఆ దేశంపై న్యూక్లియర్ అటాక్ చేస్తుందని ఇరాన్‌కు చెందిన ఐఆర్?జీసీ జనరల్ మొహసిన్ రెజాయి అన్నారు. ఇరాన్ ప్రభుత్వం ఆధీనంలోని టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ అణు దాడి చేస్తే ఇస్లామాబాద్ కూడా టెల్‌అవీవ్‌పై అణుబాంబును ప్రయోగిస్తుందని, పాక్ నుంచి ఈ మేరకు హామీ వచ్చిందని మొహసిన్ చెప్పారు. ఇరాన్‌కు మద్దతుగా ముస్లిం దేశాలన్నీ ఏకమవ్వాలని పాక్ విజ్ఞప్తి చేసిందని తెలిపారు. టెహ్రాన్‌లో ఇంకా ప్రపంచానికి తెలియని, దాగి ఉన్న ఎన్నో సామర్థ్యాలు ఉన్నాయని కూడా మొహసిన్ చెప్పారు.

**'ఇరాన్‌కు మద్దతుగా పాకిస్థాన్ '**

తుర్కియే, సౌదీ, పాకిస్థాన్ ఇతర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటుచేయాలని మొహసిన్ పేర్కొన్నారు. ఆయా దేశాలు ఇరాన్ యూనిఫామ్ వేసుకోవడానికి సిద్ధంగా లేవన్నారు. వీటిల్లో ఒక్క దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే రాత్రికి రాత్రే ప్రాంతీయ బలబలాలు మారిపోతాయన్నారు. ఇరాన్ ఆరోపణలపై పాకిస్థాన్ ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే, ఇజ్రాయెల్‌తో ఎప్పుడు ఘర్షణ తలెత్తినా ఇరాన్‌కు పాకిస్థాన్ మద్దతునిస్తోంది. అంతకుముందు ఇజ్రాయెల్ అణ్వాయుధ శక్తిపై పాకిస్థాన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్ సృష్టించే ఘర్షణలపై పాశ్చాత్య ప్రపంచం ఇప్పటికైనా ఆందోళన చెందాలని పాక్ రక్షణ మంత్రి ఖావాజా అసీఫ్ కోరారు. ఇజ్రాయెల్?ను ఇలాగే పోషించడం ప్రపంచానికే వినాశకరమైన పరిణామాలను కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ ఐఆర్?జీసీ జనరల్ మొహసిన్ ఆరోపణలకు బలం చేకూరుతోంది. ప్రపంచంలో ప్రస్తుతం ఇజ్రాయెల్, పాకిస్థాన్?తో పాటు 9 దేశాల వద్ద అణ్వాయుధాలు ఉన్నాయి.


తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 17 - 06 - 2025

## తహసీల్దార్ కు సన్మానం



**ముధోల్/ జూన్ 16 /తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్ :మండలం ఎడ్బిడ్ గ్రామంలో నిర్వహించిన రైతు సదస్సులో తహసిల్దార్ శ్రీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి కుటుంబ సమేతంగా తహసిల్దారును కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ తెలంగ్ రావు, ఆర్ఐ సరస్వతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తన తండ్రిని ఆదర్శంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: మంత్రి వివేక్



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్, జూన్ 16 :** తన తండ్రి వెంకటస్వామి ని ఆదర్శంగా తీసుకొని కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని రాష్ట్ర మంత్రి వెంకటస్వామి వెల్లడించారు. సోమవారం ఐ ఎన్ టి సి,హెచ్ ఏ ఎల్ హెచ్ ఎ డబ్ల్యూ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలు కార్మికులు అండగా ఉంటారని వారి శ్రేయస్ కోసం పాటుపడతానని హామీ ఇచ్చారు.ఇటీవల మంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన జన హృదయ నేత, కార్మిక బంధువు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి వెంకటస్వామి ని ఆదర్శనంగా తీసుకుని పేద ప్రజల కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ కార్యదర్శి కే.సురేష్, జాయింట్ సెక్రటరీ డి.వెంకటపతి,పోలేపల్లి శ్రీకాంత్,ఆర్గనైసింగ్ సెక్రటరీ యస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం




**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడెం శ్రీనివాస్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి వివేక్ ను సన్మానించిన మాల బేగరి కాటికాపరులు



**హైదరాబాద్ , తెలంగాణ సేన న్యూస్** ,జూన్ 16 : ఇటీవల బాధ్యతలు స్వీకరించి న మంత్రి వివేక్ వెంకటస్వామిని, నగరంలోని మాల భేగరి, కాటికాపరులు ఘనంగా సన్మానించారు. సోమవారం మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య మాల బేగరి కాటికాపరి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎత్తటి కేశవులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మైనింగ్, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఘనంగా సన్మానించి,అభినందించిన వారిలో మాల బేగరి కాటికాపరి సంఘం రాష్ట్ర, గ్రేటర్ కమిటీ నాయకులు పోచయ్య రాజు తదితరులు కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని చొరవ తొ రోడ్ పై పడ్డ చెట్టు తొలగింపు



**కొత్తగూడ తెలంగాణ సేన :** స్కూల్ కు వెళుతున్న క్రమంలో బత్తులపల్లి -గోపాలపురం గ్రామాల మధ్యలో పెద్ద ఇప్ప చెట్టు రోడ్ అడ్డంగా ఈదురు గాలికి కూలి ఉన్నది, ప్రయాణికులకు బాగా ఇబ్బంది పడటం చూచి,వెంటనే స్పందించి కటింగ్ మిషిన్ తెప్పించి అట్టి చెట్టు ను ముక్కలు ముక్కలు కోయించి రోడ్ అడ్డంగా ఉన్న చెట్టు ను తొలిగించడం జరిగింది, ఉపాధ్యాయుడు కల్తీ. ఎల్లయ్య చొరవ తో, గ్రామపంచాయతీ సిబ్బంది - కల్తీ. నాగేశ్వర్ రావు, తురస. ప్రవీణ్, గ్రామస్తులు -తురస. రమేష్, పుల్సాం. సుధాకర్, బానోత్. నరేష్ (కటింగ్ మీషిన్), మొదలగు వారు పాల్గొనడం జరిగింది

## కె ఎల్ ఐ కాల్వలో పడి వ్యక్తి మృతి



**తెలంగాణ సేన, జూన్ 16 :** మిడ్జిల్ మండలం కేంద్రంలో మిడ్జిల్ గ్రామానికి చెందిన నాగయ్య 33 అనే వ్యక్తి ప్రమాదశాత లో కాలువలో పడి మృతి చెందినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు మృతుని భార్య ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### మర్కంటి కనకయ్య



**తెలంగాణసేన :** స్తానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిరించలాని గజ్వేల్ ప్రజ్ఞపూర్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు మర్కంటి కనకయ్య ముదిరాజ్ అన్నారు సోమవారం గజ్వేల్ లో మర్కంటి కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చట్టబద్ధంగా, శాస్త్రీయంగా ఎన్నికలు జరపాలి అని అంతరించి పోతున్న బీసీ కుల చేతి వృత్తులవల్ల చితికి పోతున్న బీసీల బ్రతుకుల భాగుకై ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అధిక నిధులు కేటాయించాలి. జాబ్ క్యాలెండర్ ఊహాల్లోనే కాకుండా,ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారంగా 42 శాతం రిజర్వేషన్లతో బీసీలకు ఉద్యోగాలు కల్పించాలి. విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించి, జ్యోతిబా పూలే విదేశీ విద్యా నిధి పథకం కోటా పెంచి,రాజీవ్ యువవికాసం పథకంలో ఎంపికైన వారికి నిధులు విడుదల చేయాలి.

## బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేపట్టిన ఎంపీ డీకే అరుణ



**జడ్చర్ల తెలంగాణ సేన :** జడ్చర్ల నియోజకవర్గంలో రాజపూర్ మండల బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం లో పాల్గొన్న మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు జాతీయ ఉపాధ్యక్షురాలు శ్రీమతి డి కె అరుణ గారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మంత్రిని కలిసి శుభాకాంక్షలు చెప్పిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**తెలంగాణ సేన :** హైదరాబాద్ సెక్రెటరియుట్‌లో రాష్ట్ర నూతనంగా మంత్రి బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరి ని జడ్చర్ల ఎమ్మెల్యే జానంపల్లి అనిరుద్ రెడ్డి మర్యాదపూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు



**ముధోల్/జూన్ 16/తెలంగాణ సేన న్యూస్ :** నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరుగుతుందని మాజీ ఎంపీటీసీ సయ్యద్ ఖాళీద్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల కు ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి అన్వర్ అలీ, మాజీ ఎంపీటీసీలు సరళ శ్రీనివాస్ గౌడ్, వరగంటి విజయభారతి రమేష్, మాజీ బిడిసి అధ్యక్షులు ధర్మన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులున్నారు

## జూన్ 29,30 తేదీలలో వరంగల్లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర మహాసభలు



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్::** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు అవుతుంది రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజలు 40ఏళ్లు అవిశ్రాంతంగా పోరాటం నడిపారు. ఈ క్రమంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారు. వ్యక్తులుగా శక్తులుగా సంస్థలుగా తెలంగాణ సమాజం సంవాదం నడిపింది. సంభాషించింది పగిలిపోయింది మొదటి దశ పోరాటంలో ఉద్యోగులు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. 360 మంది విద్యార్థులు పోలీసు కాల్పులు మరణించారు ఆ తర్వాత కాలంలో ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాడుతూ తెలంగాణ ఆకాంక్షను సజీవంగా ఉంచారు. ఈ క్రమంలోనే భువనగిరి డిక్లరేషన్ 1997 మార్చి. సూర్యాపేట డిక్లరేషన్ 1997. వరంగల్ డిక్లరేషన్ 1997 డిసెంబర్లో తెలంగాణ సమాజంలో కదలికను తీసుకొచ్చారు మేధావులు ఒకవైపు కవులు కళాకారులు మరోవైపు సాహిత్య కృషి చేశారు. ఇలాంటి క్లిష్ట సందర్భాలలో తెలంగాణ ఉద్యమకారులందరూ ఏకమై 2010 అక్టోబర్ 9 న గద్దర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఏర్పడింది పార్లమెంటులో తెలంగాణ బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ తో టిపిఎఫ్ పని చేసింది. తెలంగాణలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించాలని లక్ష్యంతో తన కార్యాచరణ రూపొందించుకుంది. గద్దర్ ,ఆకుల భూమయ్య ,మద్దిలేటి నాయకత్వంలో పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టిపిఎఫ్ క్రియాశీల పాత్ర పోషించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రాష్ట్రంలో ప్రజాస్వామిక హక్కుల అమలు కోసం అనేక ఉద్యమాలను నిర్వహించింది. కెసిఆర్ అమలు చేసిన ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజీ లేకుండా సంస్థ పోరాడింది .ఈ క్రమంలో కెసిఆర్ ప్రభుత్వం 2018 నుంచి నిర్బంధాన్ని అమలు చేసి టీ పీఎఫ్ నాయకులను కార్యకర్తలు అరెస్ట్ చేసి జైలు పాలు చేసింది. తిరిగి సంస్థ తన బలాన్ని కూడా కొట్టుకొని ప్రజల్లో పనిచేస్తుంది ఈ క్రమంలో మహాసభలు జరుపుకోవాలని పునరకుంటూ. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బ్రాహ్మణయ్య పార్శించే విధానాలను అమలు చేస్తుంది హక్కులు అడుగుతున్న ప్రజల మీద తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తుంది కార్పొరేటర్ రంగం ప్రయోజనాల కోసం మధ్యభాగంలో ఆదివాసి ప్రజలను ఎన్కౌంటర్లు చేస్తుంది తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ నెరవేరుస్తుంది ప్రజల మీద భూములను ఆక్రమించి నిరాశ్రయులను చేస్తుంది. పర్యావరణాన్ని దెబ్బతీసే విధానాలను పొందిస్తుంది. గనుక జూన్ 29,30 న వరంగల్ లో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ హైదరాబాద్ జిల్లా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రోజున కరపత్రాలు విడుదల చేయడం జరిగింది .ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాంబాబు . ఓయూ రీసెర్చ్ కలర్ ఆజాద్ , తెలంగాణ ప్రజా ఫ్రంట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ముత్తన్న .ప్రధాన కార్యదర్శి కొల్లూరు జిల్లా కమిటీ సభ్యులు ఉప్పల సోమయ్య. ఏం రాజు. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ వి సినిమా డైలాగులే

**జైలుకు వెళితే సీఎం అవుతారనే ట్రెండ్ బలంగా నమ్ముతున్నాడు**

**మహేష్ బాబును కేటీఆర్ కాపీ కొడుతున్నాడు**

**భరత్ అనే నేను సినిమాలో హీరోల ఫీల్ అవుతున్న కెసిఆర్ తనయుడు**

**కుట్రలు కుతంత్రాల కు వేదిక కేసీఆర్ నిలయం**

**మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ చామల**




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 16 :** కేటీఆర్ వి అన్ని సినిమా డైలాగు లేనని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ, జైలు కి వెళితే సీఎం అవుతార నే ట్రెండు కేటీఆర్ బలంగా నమ్ము తున్నట్లుగా ఉంది అని ఆశ్చర్య వ్యక్తం చేశారు. భరత్ అనే నేను సినిమాలో మహేష్ బాబు హీరో లాగా కేటీఆర్ ఫీల్ అవుతున్నాడు అని ఎద్దేవా చేశారు. జైలుకు వెళ్తే సీఎం అవుతార నే ట్రెండ్ ను కేటీఆర్ బలంగా నమ్ముతున్నారని అభిప్రాయాన్ని పలువురుతో పంచుకుంటున్నాడని తెలిపారు.కవిత జైలుకి వెళ్ళింది ఢిల్లీలో, తాను హైదరాబాద్ జైలుకి వెళ్తే తానే సీఎం అవుతానని కేటీఆర్ తన సన్నిహితుల దగ్గర చెబుతున్నాడు అని ఎంపీ వివరించారు. కేటీఆర్ ఉద్యమకారుడు కాదు అని అల్లూరి సీతారామ రాజు, భగత్ సింగ్ లాగా ఊహించుకుంటున్నట్లు తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడు కాబట్టే విచారణ జరుగుతోంది. అరెస్ట్ కావాలని అతిగా నటిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జైలుకు వెళ్ళాను ఎన్ని సార్లైనా వెళ్తానని అనటం పై హాస్యాస్పదంగా ఉందన్నారు . ఎప్పుడూ జైలుకు వెళ్ళాడో చెప్పాలని ప్రశ్నించారు. కేటీఆర్ గత జన్మలో గాంధీతో సౌత్ ఆఫ్రికాలో జైలుకు వెళ్లి ఉంటాడు అని అనుమానం వ్యక్తం చేశారు.కుట్రలు, కుతంత్రాల కు వేదిక కేసీఆర్ నిలయం అని ఎంపీ విరుచుకుపడ్డారు.

## రైతులు లాభ సాటి పంటల సాగు పై దృష్టి

**సీఎం రేవంత్ రెడ్డి**

**రానున్న తొమ్మిది రోజులలో 9 వేల కోట్లు అందించేందుకు నిర్ణయం**

**గత పాలకులు వరి వేస్తే ఉరి అనే దుస్థితి కి తీసుకువచ్చారు**

**వరి సాగు లో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను మించిన తెలంగాణ**

**దోపిడీ దారులకు ధరణి చుట్టం భూ భారతి**

**రైతాంగ సమస్యలు భూ సమస్యల పరిష్కారం**

**చావుల మీద అధికారంలోకి రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు**

**సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో రైతు వేదిక లో**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా 1031 రైతు వేదికల అనుసంధానంలో సీఎం**

**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కలెక్టర్ హనుమంతరావు ఇతర సంబంధిత అధికార యంత్రాంగం**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 16 :** రైతులు లాభసాటి వ్యవసాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ,సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా 1031 రైతు వేదికల కు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం సీఎం ప్రారంభించారు . కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు నేస్తం యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో రైతు వేదికలో నిర్వహించిన సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీ.ఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకులు 4 విడతల ల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే ,రైతులకు వడ్డీ మాత్రమే సరిపడేది అన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చేసి మనకు అప్పగించారని , ప్రజా ప్రభుత్వం అధికారంలో వచ్చే నాటికి రైతుల ధాన్యం కొనలేని దుస్థితి , విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని పరిస్థితి లో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఊరి అనే ప్రచారం లోకి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు రూ.500 బోనస్ చెల్లించినట్లు వివరించారు. పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణి చేస్తున్నామని అన్నారు. వరి సాగు లో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తెలంగాణ అధిగమించినట్లు తెలిపారు. గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని, ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు,రూ .9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని వెల్లడించారు. రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు , మనం చేసిన రుణమాఫీ ల పై గ్రామాలలో చర్చ పెట్టాలని సవాల్ విసిరారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ లేదని , మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దోపిడి దారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని చెప్పారు .ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి మాత్రమే ఉంటే ,తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో కూర్చుండ బెట్టామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, గతంలో నోటిఫికేషన్ల కోసం ఉద్యమాలు చేసిన యువత, నేడు ఆలస్యంగా ఇవ్వమని కోరుతూ ధర్నా చేస్తుందని అన్నారు. సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు, రూ.2 లక్షల సహాయం అందించామని ప్రకటించారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏ.ఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు తప్పుతుందని, భూసారం పెరుగుతుందని అన్నారు. ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం, రూ.17 వేల కోట్ల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని, రైతుల భూములలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి అంబానీ ఆదానీల తో వారు పోటీపడే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు.

సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదికలలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జోన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. వ్యవసాయ ఫీలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చి పేదలకు గతంలో ఇందిరమ్మ భూములు పంచి పెట్టిందని, ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు అందించిందని గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని వెల్లడించారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాళ్ల సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1199 కోట్ల, రైతు బీమా క్రింద 2182 కోట్ల రూపాయల, 200 కోట్ల పంట నష్ట పరిహారం, 16, 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం మొత్తం 70 వేల కోట్ల ఖర్చు చేశామని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 112 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద,రూ .12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి ,రూ.70 వేల కోట్ల ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు. గతంలో మన్మోహన్ సింగ్, వైయస్సార్ హయాం లో దేశం మొత్తం మీద 70 వేల కోట్ల రుణమాఫీ చేస్తే, 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు.

గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తుంది తెలంగాణ రైతు అని అన్నారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని నేడు కోరుకుంటుందని అన్నారు. ఉచిత విద్యుత్తు ,నీటి పారుదల ప్రాజెక్టు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు. సీ ఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు కార్యక్రమంలో రైతులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించిన వొడితల ప్రణవ్

**పెద్దపాపయ్యపల్లి గ్రామంలో లబ్ధిదారుల సంతోషం**

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్..**

**ధర్మరాజ్ పల్లి గ్రామంలో లబ్ధిదారుల సంతోషం,భావోద్వేగం.**

**ప్రతీ గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..**





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 16** పదేళ్ల తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని,అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున హుజురాబాద్ మండల పరిధిలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో 27 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 20 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు.ధర్మరాజ్ పల్లిలో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను స్వయంగా గ్రామస్తుల తో కలిసి పరిశీలించారు.ఇళ్లను పరిశీలిస్తున్న క్రమంలో మహిళ లబ్ధిదారులు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. పదేళ్లుగా గుడిసేలో నివసిస్తూ వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సంతోషంగా ఉందని లబ్ధిదారులు అంటున్నారు.

వొడితల ప్రణవ్ ఆపద్బాంధవుడు

గతంలో పెద్దపాపయ్యపల్లి గ్రామంలో గుండేటి సరిత అనే మహిళ ఇళ్లు అకాల వర్షానికి కూలగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మాటఇవ్వగా ఇచ్చిన మాట ప్రకారం పట్టాను ఆ కుటుంబానికి అందజేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ను విమర్శించే నైతిక అర్హత బి.ఆర్.ఎస్ పార్టీ కి లేదు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గ్రామానికి 98 ఇళ్లు మంజూరు చేసి రెండవ విడత డబ్బులు కూడా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు.

పదేళ్లుగా ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు.భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టే ఏ పథకం అయినా ప్రజలకు చేరువలో తీసుకొస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల నాయకులు,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 17 -06 - 2025

# బాసర గోదావరి దుర్ఘటన నేపథ్యంలో తగిన భద్రత చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశించారు




**బాసర/జూన్ 15/తెలంగాణ సేన న్యూస్ :** ఆదివారం బాసర గోదావరి లో జరిగిన దుర్ఘటన ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించిన తరువాత దుర్ఘటన నేపథ్యంలో తగిన భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తో చర్చించామని భక్తుల రతిని దృష్టిలో పెట్టుకొని పుష్కర స్నానాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. ఇలాంటి సంఘటనలు మరో మారు జరగకుండా చూస్తామని తెలిపినారు. పుష్కర ఘాట్ల వద్ద ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చూపించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించిటం జరిగింది. గోదావరి నదిలో పడవలు నడిపే వారిని పిలిపించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎస్పీ స్వయంగా చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్పీ తో పాటు అవినాష్ కుమార్ ఐపిఎస్, ముధోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, బాసర ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం : ప్రణవ్




**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 16 :** దేశంలో రైతుల కోసం ఏ ప్రభుత్వం చేయనటువంటి సంక్షేమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం కమలాపూర్ మండల పరిధిలోని వంగపల్లి,గూడూరు గ్రామాల్లోనీ రైతు వేదికలో ముఖ్యమంత్రి,మంత్రుల వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న తొమ్మిది రోజుల్లో రైతుభరోసా నిధులను పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేపడుతుందని ఇవి రైతుల పెట్టుబడి సహాయానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.వ్యవసాయ రంగంలో దేశంలోనే తెలంగాణ ఆదర్శవంతంగా తయారైందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వమని అన్నారు.రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్ ఇస్తూ రైతులకు అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ తౌటం ఝాన్సీ,డైరెక్టర్లు,మండల స్థాయి నాయకులు,సీనియర్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.ద

# బిజెపి పాలనపై రచ్చబండ కార్యక్రమం



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి లో సోమవారం బీజేపీ ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పరిపాలన గురించి ప్రజలకు వివరించే రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా హాజరైన బీజేపీ ఓబీసీ మోర్చ గీతా సెల్ రాష్ట్ర కో కన్వీనర్, సిద్దిపేట జిల్లా ఓబీసీ ఇంచార్జ్ రాగుల కిరణ్ కుమార్ గౌడ్,సిద్దిపేట జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి గర్నేపల్లి కృష్ణమూర్తి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత దేశం బీజేపీ ప్రభుత్వ పాలనలో పురోగమిస్తుందని,బీజేపీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించే రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జయ కేతనం ఎగురవేస్తుందని, ధీమా వ్యక్తం చేశారు, బీజేపీ ద్వారానే ప్రజా సంక్షేమ పాలన సాధ్యమని భారత దేశం బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రపంచ దేశాల సరసన నిలిచే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తిరుపతి, ఈశ్వర్ , చంద్రం,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజులను నియంత్రించాలి



**నర్సంపేట తెలంగాణ సేన :** ఈ రోజు వరంగల్ కలెక్టరేట్ లో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలను జరుగుతున్న అక్రమాలు మరియు అసౌకర్యాలు గురించి కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. వీటిలో ముఖ్యంగా విద్యార్థులకు ప్రతి విద్యార్థికి డైరీ ఇవ్వాలని టాయిలెట్స్ విద్యార్థిని,విద్యార్థులకు వేరువేరుగా ఉండాలని ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీజులు నియంత్రించాలని పౌష్టికాహారం మెనూ ప్రకారం తాగునీరు అందించాలి అన్ని స్కూళ్లలో క్వాలిఫైడ్ టీచర్లతో మాత్రమే విద్యాబోధన చేయాలని స్కూలు బస్సులు ఫిట్నెస్ కోసం ఆర్టిఏ ద్వారా తనిఖీలు చేయించాలని బయోమెట్రిక్ సిస్టన్ని ప్రవేశం నిష్క్రమణ లతో పటిష్టంగా అమలు పరచాలని విద్యాహక్కు చట్ట ప్రకారం 25% పేద విద్యార్థులకు అన్ని ప్రైవేటు స్కూళ్లలో ఉచితంగా విద్యను అందించాలని ప్రభుత్వ స్కూళ్లలో తమ పిల్లల్ని చేర్పించడానికి వచ్చే తల్లిదండ్రులకు భోజన ఏర్పాటు చేసి భోజన నాణ్యతను తెలియజేసి,ప్రైవేటు స్కూల్స్ కు దీటుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రద్ధ కృషి చూపేలా చర్యలు తీసుకోవాలని స్వచ్ఛంద సంస్థల సమాఖ్య తరఫున ఫిర్యాదు చేసినారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు గిరగాని సుదర్శన్ గౌడ్, ఎర్రబోయిన రాజశేఖర్ బెజ్జంకి ప్రభాకర్ లు పాల్గొన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారికి పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించినారు

# మంగళగిరిలో ప్రెస్ క్లబ్ ప్రారంభం

### – రెండు తెలుగు రాష్ట్రాల జర్నలిస్టుల మైత్రి చిహ్నం




సికింద్రాబాద్ తెలంగాణ సేన జూన్ 16: ఆంధ్రప్రదేశ్ మంగళగిరిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కార్యక్రమానికి తెలంగాణ భాగ్యనగర్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ జర్నలిస్టుల సంఘ సభ్యులు సత్యం, రాంపల్లి మున్నూరు చందు,కిరణ్ బేజారి, ప్రతిభ మాట్లాడుతూ, జర్నలిస్టుల అభివృద్ధికి ఈ ప్రెస్ క్లబ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అవగాహన కలిగించి, వాటి పరిష్కారానికి ప్రెస్ క్లబ్ వేదికగా మారాలని వారు సూచించారు. అదేవిధంగా రెండు తెలుగు రాష్ట్రాల జర్నలిస్టుల మధ్య స్నేహభావం పెంపొందించేలా ఇలాంటి సమావేశాలు అవసరమని అభిప్రాయపడ్డారు. "ఏ సమస్య వచ్చినా మేమంతా ఒకటిగా మంగళగిరి ప్రెస్ క్లబ్ సభ్యులకు తోడుగా ఉండబోతున్నమని. ఇది రెండు రాష్ట్రాల మధ్య జర్నలిస్టుల సౌహార్దానికి నిదర్శనంగా నిలుస్తుంది," అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి జర్నలిస్టులు, స్థానిక నాయకులు, తెలంగాణ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సోదరుడు సాంబన్న వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన మంత్రి సీతక్క



**ములుగు తెలంగాణ సేన :** ఈ రోజు ములుగు మండలం లోని మంత్రి గారి స్వగ్రామం జగ్గన్న పేట గ్రామములో తన సోదరుడు సాంబన్న 26 వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి నివాళు లర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం వెంటనే మహిళల పింఛన్లను మంజూరు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్



**తెలంగాణ సేన న్యూస్: /జూబ్లీహిల్స్ కాంసెన్సీ,ఖైరతాబాద్** మండలం ఎమ్మార్వో ఆఫీస్ లో సిపిఎం పార్టీ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో, వివిధ రకాల వృద్ధాప్య, వితంతు, వికలాంగ, వంటరి, మహిళల పింఛన్ల కోసం అప్లై చేసుకుని వేలాదిమంది ఎదురు చూస్తున్నారని, వారందరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఖైరతాబాద్ ఎమ్మార్వో శ్రీ నయిముద్దీన్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జూబ్లీహిల్స్ జోన్ నాయకు లు, టి. సాయి శేషగిరిరావు మాట్లాడుతూ ఈ మండల పరిధిలో ఇప్పటికే ఎస్సీ ,ఎస్టీ, బీసీ,ఓసి ,మైనార్టీల కలిపి మొత్తం 19,567 .మందికి వివిధ రకాల పింఛన్లు అందజేస్తున్నారని, పరిశీలన పూర్తి అయి 3,056 మంది పేర్లు కంప్యూటర్లో మంజూరు అనుమతి కోసం ఉన్నాయని ,ఎటువంటి పరిశీలన జరగనివి ఎనిమిది వేలకు పైగా అప్లికేషన్లు, ఎమ్మార్వో ఆఫీస్ లో కట్టలుగా పడి ఉన్నాయని, వెబ్సైట్ ఓపెన్ కానందువల్ల వీరి పేర్లు పరిశీలన చేసి ఎక్కించలేదని అధికారులు చెప్తున్నారు.మొత్తంగా దాదాపు 11 వేల మంది పైనే ఈ మండల పరిధిలో వివిధ రకాల పింఛన్లు కోసం అప్లై చేసుకుని గత ఆరు సంవత్సరాల నుంచి కాళ్లు ఆ రిగేలాగా ఆఫీసు చుట్టూ తిరిగి ఎదురు చూస్తున్నారని ,వీరందరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గత టీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలు ఎటువంటి పింఛన్లు మంజూరు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం గత పింఛన్లను నెలకు పెంచి నాలుగు వేలు చేస్తానని ,ప్రతి 18 సంవత్సరాలు దాటిన మహిళకు కొత్తగా 2500 పింఛన్ ను మంజూరు చేస్తానని ,ఓట్లు పొంది గద్దెనెక్కి న ఈ ప్రభుత్వం ఆ విషయమే మర్చిపోయిందని, అప్లైదారులందరూ సిపిఎం పార్టీ అండతో, కలిసి పోరుబాట పట్టకముందే, ఇచ్చిన తమ హామీలను నెరవేర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు .స్పందించిన ఎమ్మార్వో ఈ వినతి పత్రాన్ని వెంటనే కలెక్టర్ గారికి పంపిస్తామని ,సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు .ఈ కార్యక్రమంలో నాయకులు టి సాయి శేషగిరిరావు ,జాకటి స్వామి, సికిందర్ ,శివాజీ ,కురుమయ్య, రాజేష్, తదితరులు పాల్గొని వినతి పత్రం సమర్పించారు.

# ఈ నెల 18న మండల స్థాయి ఎంపిక పోటీలు

### బాసర మండల విద్యాధికారి గడ్పాలే మైసాజి



**బాసర/జూన్ 16/ తెలంగాణ సేన న్యూస్. :** తెలంగాణ రాష్ట్రంలోని హాకింపేట- కరీంనగర్- అదిలాబాద్‌లో ఉన్నటువంటి క్రీడా పాఠశాలల్లో 2025- 26వ విద్యా సంవత్సరంలో నాల్గో తరగతి ప్రవేశాల కొరకు స్పోర్ట్స్ స్కూల్ మండల స్థాయి ఎంపిక పోటీలను ఈనెల 18న నిర్వహిస్తున్నట్లు బాసర మండల విద్యాధికారి గడ్పాలే మైసాజి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్స్ మండల స్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 18 మండల కేంద్రమైన బాసరలోని ఉన్నత పాఠశాల ఆవరణంలోని క్రీడా మైదానంలో ఉదయం 9గంటలకు స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతి ప్రవేశానికి సంబంధించిన మండల స్థాయిలో 9 అంశాలలో శారీరక సామార్థ్యానికి సంబంధించిన ఎంపిక పోటీలు బాలబాలికలకు నిర్వహించబడుతాయన్నారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగు పందెం, 6%ఇ%10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు, బరువు ఇలా మొత్తం తొమ్మిది విభాగాల్లో 27 మార్కులకు శారీరక పరీక్షలు నిర్వహిస్తారు. వయస్సు ధ్రువీకరణ, బోన్ అబ్ నార్మ లిటీస్లో వైద్య పరీక్షలు చేపట్టనున్నారు. ఎంపిక పోటిలలో పాల్గొనదలచిన బాలబాలికలు 1-09-2016 నుండి 31-08-2017 మధ్య జన్మించిన వారై ఉండాలని అదేవిధంగా నాల్గో తరగతి చదువుతున్న వారు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన బాలబాలికలు ధృవీకరణ పత్రాలతో ఈ పోటీల్లో పాల్గొనాలని కోరారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి పది మంది బాలికలు పదిమంది బాలురలను ఎంపిక చేసి పంపడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో సైతం పైన పేర్కొన్న విధంగా ప్రక్రియ కొనసాగి రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు సకాలంలో విద్యార్థులను క్రీడా పోటీల్లో పాల్గొనే విధంగా చూడాలని సూచించారు.

# హుజూరాబాద్‌లో బేడ బుడగ జంగాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణీ

### బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు.




**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిది, జూన్ 16:** హుజూరాబాద్ పట్టణంలోని బేడబుడగ జంగాల కాలనీలో నేడు సుమారు 15 మంది బుడగ జంగాల లబ్ధిదారులకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం, మెరుగైన జీవన పరిస్థితుల కోసం ఆ వర్గం ఎప్పటి నుంచో చేస్తున్న డిమాండ్‌ను నెరవేర్చింది. గత 30 సంవత్సరాలుగా హుజూరాబాద్ పట్టణంలో నివసిస్తున్న బేడ బుడగ జంగాల కాలనీ అభివృద్ధి విషయంలో వరుస ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు నిర్లక్ష్యం చేశారని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు అన్నారు.అయితే, ఈ సమస్యను ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే వేగంగా చర్యలు చేపట్టారు. కేవలం మూడు నెలల క్రితం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి సుమారు 30 టిప్పర్ల మొరం ఈ ప్రాంతంలో పోశారు. ఆ తర్వాత, అనేక కుటుంబాలు ఇంకా పూరి గుడిసెలలో నివసిస్తున్నారని తెలుసుకున్న ప్రణవ్ బాబు, వెంటనే 15 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించారు. తమ సమస్యలపై తక్షణమే, సమర్థవంతంగా స్పందించిన ప్రణవ్ బాబుకు బేడ బుడగ జంగం జన సంఘం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూరాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల తిరుపతి, హుజూరాబాద్ పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత, మరియు 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర నాగరాజు ,.బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య, మరియు రాష్ట్ర నాయకులు వాన రాశి జాన్, రేవెల్లి వెంకటేష్, చింతల అంజి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో వాన రాశి సమ్మయ్య, భూతం అంజి, మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు వాన రాశి సమ్మక్క, నాగలక్ష్మి, రజిత, రాజేశ్వరి, కోమల, లక్ష్మి తదితరులు ఉన్నారు.

# బీజేపీ పరిపాలన పై కుకునూర్ పల్లి మండలంలో రచ్చబండ కార్యక్రమం



**తెలంగాణసేన : వికసిత్ భారత్ 11** సంవత్సరాల పాలన పూర్తి చేసిన సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు గజ్వేల్ నియోజకవర్గం కుక్కునూరుపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి మరియు మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డాకూరి కుమార్ స్వామి ఆధ్వర్యంలో మేదినీ పూర్ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర గీతా సెల్ కో కన్వీనర్ రాగుల కిరణ్ కుమార్ గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి గర్నేపల్లి కృష్ణమూర్తి హాజరు కావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో దేశ ప్రజల సంక్షేమం కోసం చేసిన కార్యక్రమాలు గ్రామస్తులు వివరించడం జరిగింది. అనంతరం అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ దూర దృష్టితో మూడు నెలల బియ్యం ఏకకాలంలో ఇవ్వడం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది అని అన్నారు. సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో మోడీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి గ్రామంలో అందే విధంగా కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ మండల జనరల్ సెక్రెటరీ దాసరి స్వామి, పాప గౌని సదానంద గౌడ్, ఉపాధ్యక్షులు బోనాల రాజు, బూత్ అధ్యక్షులు నంగి కనుకయ్య, మేధనిపూర్ మాజీ సర్పంచ్ బోయిన రాములు కార్యకర్తలు బూరుగు యాదగిరి, శేఖర్, బూరుగు నారాయణ, బోయిన నర్సింలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నేడు నర్సంపేట పట్టణానికి చెందిన 9,19, వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు కాట ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, కొలువుల వెంకటేశ్వర్లు, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, 17వ వార్డు అధ్యక్షులు అప్పాల శ్రీకాంత్, 19వ వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండి రాజేష్, చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, వార్డు ఆఫీసర్లు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు..

# జనహిత సేవా ట్రస్ట్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయం


### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**బన్సీలాల్ పేట్ జూన్ 16 :** గ్రామీణ ప్రాంతాల నుండి చికిత్స కోసం వచ్చే రోగి సహాయకుల కోసం షెల్టర్ హోమ్ ఎంతో ఉపయోగకరమని కేంద్ర మంత్రి, శ్రీ జి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన గాంధీ ఆసుపత్రిలో పర్యటించారు. ఈ సందర్భంగా జనహిత సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న రోగి సహాయకుల విశ్రాంతి కేంద్రం సందర్శించారు. షెల్టర్ హోమ్ లో కేవలం పది రూపాయలకే ఉచిత వసతి, మూడు పూటలా భోజనం, లాకర్ సదుపాయం, స్నానపు గదులు, మరుగుదొడ్లు, విశ్రాంతి హాలు లాంటి సదుపాయాలను కల్పిస్తున్నామని జనహిత మేనేజింగ్ ట్రస్టీ ఎస్.నరసింహమూర్తి ఆయనకు వివరించారు. జనహిత చేస్తున్న సేవలను, నిర్వాహకులను కిషన్ రెడ్డి అభినందించారు. మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్ రెడ్డి, గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి, ఆర్ ఎం ఓ డాక్టర్ శేషాద్రి, జనహిత షెల్టర్ హోమ్ మేనేజర్ నందకుమార్, ఫిజియోథెరపిస్ట్ ఎం. శ్రీనివాస్, మెడికల్ క్యాంప్ కో ఆర్డినేటర్ నర్సింగ్ రావు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 17 - 06 - 2025

## పొట్లపల్లి కమల మనోహర్‌రావుపై డాక్యుమెంటరీ



పొట్లపల్లి కమల మనోహర్‌రావు డిసెంబర్ 20, 1919న జన్మించారు. స్వగ్రామం అశ్వరావుపల్లి (రఘునాథపల్లి మండలం, జనగాం జిల్లా). ఆయన నిజాం ప్రభుత్వంలోని సామాజిక సంక్షేమశాఖలో పనిచేశారు. ఆదివాసీ సమూహాల అభివృద్ధి కోసం, ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖ ఏర్పాటుకు కృషిచేసి సాధించారు. 1966లో గిరిజన సంక్షేమశాఖ స్థాపించినపుడు ఆయన దాని మొదటి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుంచి 1975లో పదవీ విరమణ వరకు ఆదివాసీల జీవన విధానం మెరుగుపరచడం కోసం ఎంతో కృషి చేశారు. 'సింగిల్ విండో' పరిపాలనా సూత్రాన్ని ప్రవేశపెట్టిన శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు. ఆదిలాబాద్ గోండు ఆదివాసీలపై అధ్యయనం చేసిన ప్రొఫెసర్ హైమండార్ఫ్ కమల మనోహర్‌రావు సేవలను గుర్తించి, అభినందిస్తూ కొన్ని లేఖలు కూడా రాశారు. గోండులకు భూమి హక్కు, పట్టాలూ లభించడంలో కమల మనోహర్ రావు కృషి కూడా ఉంది. ఆయనపై ఒక డాక్యుమెంటరీ అధ్యయనం చేస్తున్నాం. ప్రభుత్వ అధికారిగా గిరిజన సంక్షేమానికి ఆయన చేసిన కృషికి సంబంధించిన వివరాలన్నీ సేకరించదలచుకున్నాము. ఆయనకు సంబంధించిన సమాచారం, ఆర్టికల్స్, పుస్తకాలు ఉంటే మాకు తెలియచేయాలని కోరుతున్నాం. ఆయనతో పరిచయం ఉన్నవారు ఆ జ్ఞాపకాలను పంచుకోదలిస్తే, మేమే వచ్చి ఆ వివరాలు రికార్డు చేసుకుంటాము.

## ఉదయాన్నే ఇవి తింటున్నారా.. జాగ్రత్త..



ఉదయాన్నే అల్పాహారం తినడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన అల్పాహారంతో మీ రోజును ప్రారంభించాలి. సరైన పోషకాలు లేని అల్పాహారం తీసుకుంటే రోజంతా అలసటగా ఉంటుంది. ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది. కాబట్టి, అల్పాహారంను సమతుల్యంగా ఎంచుకోవాలి. అలా కాకుండా ఉదయాన్నే వీటిని తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పాలతో తృణధాన్యాలు**

చాలా మంది పాలలో తృణధాన్యాలు వేసుకోని తింటుంటారు. వీటిని ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు. కానీ ఇలా తినడం మంచిది కాదు. ఎందుకంటే తృణధాన్యాలలో చక్కెర ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర స్థాయిని ఒక్కసారిగా పెంచేస్తుంది. దీని వల్ల త్వరగా ఆకలేస్తుంది, అంతే కాదు దీర్ఘకాలంలో మధుమేహం వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది.

**బ్రెడ్‌జి**

చాలామంది బ్రెడ్ మంచిదని అల్పాహారంగా దీనిని తీసుకుంటుంటారు. కానీ, ఇది జీర్ణ సమస్యలను తెస్తుంది. బ్రెడ్ ఎక్కువగా ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్ కాబట్టి ఇది కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తేలా చేస్తుంది. పైగా దీన్ని తిన్న తర్వాత త్వరగా ఆకలేస్తుంది.


**బాగెల్స్‌జి**

బాగెల్స్ కూడా ప్రాసెస్ చేసిన పిండితో తయారవుతాయి. వీటిలో ఫైబర్ లేకపోవడంతో శరీరానికి అవసరమైన పోషకాలు అందవు. అల్పాహారంగా తింటే రక్తంలో చక్కెర మితిమీరినంతగా పెరగొచ్చు. దాంతో పాటు రోజంతా మళ్లీ మళ్లీ తినాలనిపిస్తుంది.

**ఫ్రూట్ జ్యూస్**

చాలా మంది అల్పాహారంగా ఫ్రూట్ జ్యూసులు తీసుకుంటారు. అయితే, చాలా పండ్ల రసాల్లో చక్కెర శాతం అధికంగా ఉంటుంది. పైగా, పండ్లను రసం చేసేటప్పుడు వాటిలో ఉండే ఫైబర్ పోతుంది. ఫైబర్ లేకపోతే, జ్యూస్ తాగిన వెంటనే రక్తంలో చక్కెర పెరుగుతుంది. దీని బదులు తాజా పండ్లు తినడం మంచిది. ఆరోగ్యంగా అనిపించే ప్రతి అల్పాహారం నిజంగా మంచిదే అని అనుకోవద్దు. పోషకాలు సమతుల్యంగా ఉండేలా, జీర్ణశక్తికి అనుకూలంగా ఉండేలా అల్పాహారాన్ని ఎంచుకోవాలి. ఉదయం మీరు ఏమి తింటే అది మీ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుంది. కాబట్టి, జాగ్రత్తగా ఆలోచించి తినండి.

## వయసు పెరిగినా కంటి చూపు తగ్గకుండా ఉండాలా.. ఈ చిట్కాలు పాటించండి



వయసు పెరిగే కొద్దీ మన కంటి చూపు మందగిస్తుంటుంది. ముఖ్యంగా సమీప వస్తువులు స్పష్టంగా కనపడకపోవడం, కంటి శుక్లం , రెటీనా మధ్య భాగం దెబ్బతినడం వంటివి సాధారణంగా వృద్ధాప్యంలో వచ్చే సమస్యలు. ఇంకా మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు కూడా కంటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అయితే, కొన్ని అలవాట్లు పాటిస్తే వృద్ధాప్యం వచ్చినా కంటి చూపును కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పోషకాల ఆహారం**

విటమిన్ , ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, అలాగే పోషకాలు ఉన్న ఆహారాలు కంటికి చాలా ఉపయోగపడతాయి. ఈ పోషకాలు ఆక్సిడేషన్ (శరీరంలో హాని కలిగించే ప్రాసెస్)ను తగ్గించి, రెటీనా ఆరోగ్యాన్ని కాపాడతాయి. అందుకే ఆకుకూరలు, చేపలు, క్యారెట్, గింజలు ఎక్కువగా తినడం మంచిది.

**నీరుజి**

తగినంత నీరు తాగితే కళ్ళు తేమగా ఉంటాయి. ఇది డ్రై ఐ సిండ్రోమ్ (కళ్ళు ఎండిపోయి అసౌకర్యం కలిగించటం)ను తగ్గిస్తుంది. ఇది వృద్ధాప్యంలో చాలా సాధారణం. కాబట్టి, ఎక్కువగా నీరు తాగుతూ ఆరోగ్యంగా ఉండండి.

**స్క్రీన్ ఎక్కువగా చూడకండి**

కంప్యూటర్, ఫోన్ స్క్రీన్ ఎక్కువగా చూస్తే కళ్ళు అలసిపోతాయి. అందుకే 20-20-20 నియమం పాటించండి. అంటే ప్రతి 20 నిమిషాలకి 20 అడుగుల దూరంలో ఉన్న దేనినైనా 20 సెకన్ల పాటు చూడండి. ఇది కంటి ఒత్తిడిని తగ్గిస్తుంది.

**వ్యాధులను నియంత్రించండి**

మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను నియంత్రించండి. ఈ వ్యాధులు కంటి రక్తనాళాలకు హాని కలిగించి చూపు కోల్పోవడానికి కారణం అవుతాయి. కాబట్టి మీ చక్కెర, రక్తపోటును తరచూ తనిఖీ చేయించుకుని డాక్టర్ చెప్పిన మందులు సరిగా తీసుకోండి.

**సరైన వెలుతురు**

పుస్తకం చదవడం, పని చేయడం వంటి వాటికి తగినంత వెలుతురు ఉండాలి. తక్కువ వెలుతురులో పని చేస్తే కళ్ళ మీద ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి, వెలుతురు ఉన్న ప్లేస్‌లో పని చేయండి.

**వ్యాయామం చేయండి**

శరీరం ఆరోగ్యంగా ఉండటం కంటి ఆరోగ్యానికి కూడా మంచిది. అలాగే కంటికి సంబంధించిన కొన్ని ప్రత్యేక వ్యాయామాలు కూడా చేయడం వల్ల కంటి శక్తి మెరుగుపడుతుంది. మొత్తానికి, ఈ అలవాట్లు పాటిస్తే వయసు పెరిగినా మీ కంటి చూపును దెబ్బతీయకుండా రక్షించుకోవచ్చు.

## నల్లటి దుస్తులు ఉతికిన వెంటనే రంగు మారితే ఏం చేయాలి? అద్భుతమైన ట్రిక్స్!



ఉప్పును ఆహారంలో మాత్రమే ఉపయోగించరు. ఇంటి పనులలో కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నల్లటి దుస్తులను కొత్తగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒక బకెట్‌లో ఉప్పు వేసి అందులో నల్లటి దుస్తులను ఉతకాలి. ఇది రంగు మసకబారకుండా నిరోధిస్తుంది. మెరుపు కొత్తదిగా ఉంటుంది. అటువంటి.. నలుపు చాలా మందికి ఇష్టమైన రంగు. చాలా మందికి ఖచ్చితంగా ఈ రంగు చొక్కా లేదా దుస్తులు ఉంటాయి. ఈ రంగు బోల్డ్, అందంగా కనిపిస్తుంటుంది. కానీ దానిని ఉతకడం విషయానికి వస్తే, కొంత ఇబ్బందిగా ఉంటుంది. ఎందుకంటే రంగు మారుతుందేమోనన్న భయం ఉంటుంది. అయితే ఉతికిన తర్వాత కూడా అది మురికిగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో దానిని సరిగ్గా ఎలా శుభ్రం చేయాలో తెలుసుకోండి.

**నల్లటి దుస్తులను విడిగా ఉతకండి:**

చాలా మంది తెల్లటి దుస్తులను ఇతర దుస్తులతో కాకుండా విడిగా ఉతుకుతారు. కానీ నల్లటి దుస్తులను రంగు దుస్తులతో ఉతుతారు. దీనివల్ల నల్లటి దుస్తులపై పేరుకుపోయిన మురికి ప్రత్యేకంగా కనిపిస్తుంది. తెల్లటి దుస్తుల మాదిరిగానే నల్లటి దుస్తులను కూడా విడిగా ఉతకండి. ఇది వాటి రంగును అలాగే ఉంచుతుంది. ఇతర బట్టల నుండి వచ్చే మురికి కూడా వాటికి అంటుకోదు.

**చల్లటి నీటిలో ఉతకాలి:**

వేడి నీటిలో బట్టలు ఉతకడం వల్ల మురికి త్వరగా తొలగిపోతుందని అంటారు కానీ నల్లటి బట్టలు ఉతకేటప్పుడు ఈ తప్పు చేయకండి. వేడి నీటిలో నలుపు రంగు త్వరగా మసకబారుతుంది. అందువల్ల ఈ రంగు దుస్తులను ఎల్లప్పుడూ చల్లటి నీటిలో ఉతకాలి. మీరు వాటిని వాషింగ్ మెషీన్‌లో ఉతికినా లేదా చేతితో ఉతికినా. ఇది ముందు వైపు రంగును ఎక్కువసేపు చెక్కుచెదరకుండా ఉంచుతుంది.

**అల్యూమినియం ఫాయిల్ వాడండి:**

వాషింగ్ మెషీన్‌లో ఎల్లప్పుడూ తేలికపాటి డిటర్జెంట్ ఉంచండి. మెషీన్‌లోని డిటర్జెంట్ బాక్స్‌లో ఉంచడం మర్చిపోవద్దు ఎందుకంటే సబ్బు అందులో పేరుకుపోయి బట్టలకు అంటుకుంటుంది. నల్ల రంగు దుస్తులను మెషీన్‌లో మాత్రమే ఉంచండి. దీని తర్వాత అల్యూమినియం ఫాయిల్ బాల్‌ను తయారు చేసి మెషీన్‌లో ఉంచండి. ఇది బట్టలపై స్టాటిక్ విద్యుత్‌ను విడుదల చేస్తుంది. దీని కారణంగా ధూళి లేదా దారపు ఫైబర్‌లు బట్టలకు అంటుకోకుండా ఉంటుంది

**వెనిగర్ కలిపి కడగాలి:**

నల్లటి బట్టలు ఉతకేటప్పుడు 1 చెంచా తెల్లటి వెనిగర్‌ను డిటర్జెంట్‌తో పాటు వాషింగ్ మెషీన్‌లో కలపండి. మీరు చేతితో బట్టలు ఉతుకుతున్నప్పటికీ, నీటలో వెనిగర్ కలపండి. ఈ నీటిలో బట్టలను కొంతసేపు నానబెట్టండి. ఇది నల్లటి రంగును లాక్ చేస్తుంది. అంటే ఉతికిన తర్వాత కూడా బట్టల నుండి రంగు మసకబారదు. వాటి మెరుపు చెక్కుచెదరకుండా ఉంటుంది.


**ఎండలో నేరుగా ఆరబెట్టవద్దు:**

తరచుగా ప్రజలు బట్టలు ఉతికిన తర్వాత వాటిని ఎండలో నేరుగా ఆరబెడతారు. నల్లటి బట్టలతో ఈ తప్పు చేయకండి. అవి ఒక్కసారి ఉతికితే నీరసంగా, నిర్జీవంగా కనిపించడం ప్రారంభిస్తాయి. వాటిని ఎల్లప్పుడూ నీడలో ఆరబెట్టండి. ఇది సూర్యకిరణాలు నేరుగా బట్టలపై పడకుండా నిరోధిస్తుంది. బట్టల రంగు, నాణ్యత క్షీణించదు.

**ఉప్పు వాడండి**

ఉప్పును ఆహారంలో మాత్రమే ఉపయోగించరు. ఇంటి పనులలో కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నల్లటి దుస్తులను కొత్తగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒక బకెట్‌లో ఉప్పు వేసి అందులో నల్లటి దుస్తులను ఉతకాలి. ఇది రంగు మసకబారకుండా నిరోధిస్తుంది. మెరుపు కొత్తదిగా ఉంటుంది. అటువంటి దుస్తులను చేతితో ఉతకడం ఎల్లప్పుడూ మంచిది. ఇది బట్టల నాణ్యతను చెడగొట్టదు. అలాగే నల్లటి బట్టలు ఎక్కువ కాలం ఉంటాయి. మీరు వాటిని యంత్రంలో ఉతుకుతుంటే వాటిని సున్నితమైన రీతిలో ఉతకడం మంచిది.

## వర్సిటీల ప్రక్షాళన ఇలా మొదలుకావాలి



కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో విశ్వవిద్యాలయాలను శుద్ధి చేయాలని ఆంధ్రజ్యోతిలో ఇటీవల ఒక రచయిత రాశారు. విశ్వవిద్యాలయాలకు రాజకీయ వాతావరణం కాకుండా విద్యా వాతావరణం అవసరమనేది నిజం. తదనుగుణంగా, అతిథి అధ్యాపక వ్యవస్థ ప్రక్షాళనతోనే ఆ కార్యాచరణ మొదలుకావాలి. ఒక విశ్వవిద్యాలయంలో అతిథి అధ్యాపకుల సగటు వయస్సు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉంటుంది. కొన్ని సందర్భాల్లో 55 సంవత్సరాల వరకూ ఉంటుంది. వారు దాదాపు 20 ఏళ్ల క్రితం తమ పీహెచ్‌డీలను పూర్తి చేసుకొని ఉంటారు. అయినా వారు దేశంలోని ప్రభుత్వ/ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవిని పొందలేకపోయారంటే, సమర్థత కొరవడడం వల్ల, వారు రాష్ట్రం వెలుపల ఏ పదవికీ దరఖాస్తు చేసుకోలేదని భావించవచ్చు. ఇక, ఈ అతిథి అధ్యాపకులలో ఎంతమంది లేదా పరీక్షలో అర్హత సాధించారు? చాలా తక్కువ. అర్హత సాధించిన వారు కూడా అనేక ప్రయత్నాల తర్వాతే క్లియర్ చేశారు. ఉదాహరణకు 2018లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం కోసం స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించినప్పుడు అతిథి అధ్యాపకులలో ఎక్కువమంది ఈ పరీక్షలో అర్హత సాధించనేలేదు. పైగా వీరిలో చాలామంది ఆంగ్లంలో ఉపన్యసించలేరు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 79 దేశాలకు చెందిన విదేశీ విద్యార్థులున్నారు. తరచుగా వారు ఈ అతిథి అధ్యాపకులు అర్థం కాని ప్రాంతీయ భాషలో తమకు బోధిస్తున్నారని వైస్ ఛాన్సలర్‌కు ఫిర్యాదులు చేశారు. అతిథి అధ్యాపకులు భారతీయ విద్యార్థులు కాపీ చేయడాన్ని ప్రోత్సహిస్తారని కూడా విదేశీ విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఒక విద్యార్థి కాపీ చేయడానికి సహకరిస్తూ ఒక గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యుడు పట్టుబడ్డాడు కూడా. ఈ అధ్యాపకుల్లో అత్యధికులు ఆంగ్లంలో వ్యాసం రాయలేరు, ఆంగ్లంలో పుస్తకం చదవలేరు. కొంతమంది గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులకు ఉన్నత విద్యలో మార్పు గురించి అవగాహన లేదు. వీరిలో చాలామంది దేశంలోని ఉన్నతవిద్యా సంస్థలను సందర్శించలేదు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సెమినార్ పత్రాన్ని సమర్పించలేదు. విశ్వవిద్యాలయాలలోని అతిథి అధ్యాపకులలో ఎక్కువ మంది రాజకీయ లేదా కుల కారణాల ద్వారా ప్రవేశించారు. అతి తక్కువమంది మాత్రమే అర్హతల కారణంగా విశ్వవిద్యాలయాలలో చేరారు. ఇచ్చిన మొదటి నివేదికలోని సిఫార్సులలో ఒకటి విశ్వవిద్యాలయంలో 'ఇన్ బ్రీడింగ్' తగ్గించడం. అంటే ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వంటి విశ్వవిద్యాలయ పోస్టులను రాష్ట్రం వెలుపలి వ్యక్తులతో భర్తీ చేయాలి. ఆ సిఫార్సుకు వ్యతిరేకంగా, స్థానిక వ్యక్తులనే నియమిస్తున్నారు. వాస్తవానికి, అతిథి అధ్యాపకులలో ఎవరికీ సేజ్, రౌట్లెడ్జ్, స్ప్రింగర్ వంటి అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన జర్నల్స్‌లో ప్రచురణలు లేవు. అనర్హులైన అతిథి అధ్యాపకులను తొలగించడం ద్వారా విశ్వవిద్యాలయాల ప్రక్షాళన ప్రారంభించాలి. విదేశీ విద్యార్థులను ఆకర్షించడానికి కొత్త ప్రభుత్వం విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సమగ్ర ఎంపిక ప్రక్రియ చేపట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు గత వైభవాన్ని తిరిగి పొందాలి. ముఖ్యంగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం దాని వందవ సంవత్సరంలో సంస్కరణలను చేపట్టాలి. భావితరాలకు రోల్ మోడల్‌గా మారే విద్యా పదవుల్లో ప్రతిభ ఉన్న వ్యక్తులను నియమించాలి.

## బాలకార్మికతకు అంతమెప్పుడు



ఈ రోజు అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేకదినం. అంటే బానిస సంకెళ్ళను తెంచుకొని, మూసిన కనురెప్పలు విప్పుకొని, రెక్కలు కట్టుకొని స్వేచ్ఛా విహంగాలై చిన్నారులు ఎగిరిపోవాల్సిన రోజు ఇది. ఈ ప్రపంచంలో అత్యంత దయనీయమైన విషయం ఏదైనా ఉందీ అంటే అది బాలకార్మిక వ్యవస్థ. రేపటి తరం అని మురుస్తున్న ఆ భవిష్యత్ తరం వేరే దిక్కులేక అన్నమో రామచంద్రా అంటూ రోడ్డున పడడం ప్రపంచంలో అన్నింటినీ మించిన విషాదం. పాపం, పుణ్యం, ప్రపంచ మార్గం ఏదీ తెలియని బాలలు మోయలేని భారాన్ని మోస్తున్నారు. పలకా బలపం పట్టాల్సిన చేతులు పత్తి చేలల్లో మగ్గిపోతున్నాయి. చెంగు చెంగున గంతులు వేయాల్సిన బాల్యం ఇటుక బట్టీల్లో మసిబారిపోతోంది. కాఫీ హోటళ్లలో, కారా?నాల్లో, ఇంకా కాదంటే ఖరీదైన ఇళ్ళల్లో పసిబతుకులు వసివాడి పోతున్నాయి. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా 160 మిలియన్ల మంది బాలలు బాలకార్మిక వ్యవస్థ విషవలయంలో చిక్కుకున్నారని యూనిసెఫ్ లెక్కలు తెలియజేస్తున్నాయి. దీనర్థం ప్రపంచంలోని ప్రతి పదిమందిలో ఒక పసిప్రాణం బాలకార్మిక వ్యవస్థకు బలైపోతోంది. ఇది స్వయంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన గణాంకాలు. బాలలను శారీరకంగా, మానసికంగా, సామాజికంగా అణచివేసి, శ్రమదోపిడీకి పాల్పడుతున్న ధనిక, పెట్టుబడీదారీ వర్గం బాలకార్మిక వ్యవస్థను పెంచి పోషిస్తోంది. బట్టీల్లోనూ, గనుల్లోనూ, కారా?నాల్లోనూ, కార్యాలయాల్లోనే కాదు... చివరకు అక్రమ రవాణా ద్వారా చిన్నారులపై లైంగిక దోపిడీ కూడా సర్వసాధారణంగా మారిపోయింది. దీన్ని అడ్డుకునేందుకు అరాకొరా చర్యలే తప్ప, పూర్తిస్థాయిలో, చిత్తశుద్ధితో జరుగుతున్న పనులు చాలా తక్కువ. బాలకార్మిక వ్యవస్థకు ప్రధానమైన కారణం పేదరికం. రెక్కలు ముక్కలు చేసుకున్నా కడుపు నిండని జీవితాలు చిట్టి చేతుల చిన్నారులను పనుల్లోకి దింపుతున్నాయి. దీనికి తోడు నిరక్షరాస్యత చిన్నారులను బడులవైపు కాకుండా పనుల వైపు మళ్ళిస్తోంది. యావత్ ప్రపంచాన్ని కుదిపేస్తోన్న చైల్డ్ లేబర్ సమస్యని ప్రపంచ దేశాలు దశాబ్దాల క్రితమే గుర్తించినప్పటికీ నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్న చందంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన గణాంకాలకే పరిమితమైంది. ఈ నేలపైన పుట్టిన ప్రతి బిడ్డకీ జీవించే హక్కు ఉంటుంది. బాలలకు విద్య, ఆరోగ్యం... రాజ్యాంగం కల్పించిన హక్కులు. బాలకార్మిక వ్యవస్థ చిన్నారుల ప్రతి హక్కునీ హరించివేస్తోంది. కానీ పేదరికంలో జన్మించిన ప్రతి చిన్నారికీ ఇవేవీ వర్తించడం లేదు. బాలకార్మిక నిషేధ చట్టం పనితీరు, చట్టానికి వ్యతిరేకంగా పనిచేయించుకుంటున్న వారికి వేస్తున్న శిక్షలను బట్టి అంచనా వేయవచ్చు. ఇక స్వంత కుటుంబాల్లోనే బాలకార్మికులుగా మిగిలిపోతున్నవారు మన దేశంలో కోకొల్లలు. తల్లిదండ్రులు కూలికిపోతే, బడిమానేసి, బిడ్డల సంరక్షణ చేస్తున్న చిన్నారుల సంఖ్య మనదేశ పాలకుల లెక్కలకు అందనిది. బడ్జెట్ కేటాయింపుల్లో దేశంలో సంగతి సరే, ప్రపంచవ్యాప్తంగా చూసినా సామాజిక రక్షణ నగదు ప్రయోజనాలు (సోషల్ ప్రొటెక్షన్ క్యాష్ బెనిఫిట్స్) పొందుతున్న బాలలు 26.4 శాతం మాత్రమే. ఇక పేదల ఇళ్ళు గడవని స్థితిలో ప్రభుత్వ పథకాల కోసం ఎదురుచూస్తున్న స్థితి. పేదలు బతుకు గడవని స్థితిలో తమ బిడ్డలనే బానిసలుగా మారుస్తున్నారు. దీన్ని అడ్డుకోవడానికి వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడం తప్ప మరో మార్గమే లేదు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టం చేసి చేతులు దులుపుకునే పరిస్థితి నుంచి దేశం బయటపడాలంటే బడ్జెట్ కేటాయింపులపై దృష్టి సారించాలి. అలాగే వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ, నైపుణ్యం లేమితో బాధపడుతున్న మన దేశంలో భవిష్యత్ తరాల చదువుకి ప్రాధాన్యత అత్యంత ఆవశ్యకం. చిన్నారులను విజ్ఞానవంతులుగా తయారుచేయడంలో తొలి అడుగు అక్షరాస్యతను పెంపొందించడం. బడుల నుంచి దూరమవుతోన్న బాలలను గుర్తించి పాఠశాలల్లోకి వారు అడుగిడే ప్రయత్నం చేయడం. నాణ్యమైన చదువుని పిల్లలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్న విషయం గుర్తించే వరకూ సమైక్యంగా పోరాడటం. ఇందుకు సుదీర్ఘ కార్యాచరణని రూపొందించుకొని ముందుకు సాగాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

# వర్షా కాలంలో నోరూరుంచే మొక్క రెసిపీస్.. ఇలా ట్రై చేయండి!






వర్షాకాలం మొదలైదంటే చాలు వాతావరణంలో మార్పులతో పాటు మన ఆలోచనల్లో కూడా మార్పులు వస్తాయి. వర్షాలు పడిన వెంటనే వేడి వేడిగా, కారంకారంగా ఏదైనా తినాలి అని మనసు లాగేస్తుంది. ముఖ్యంగా వేడిగా బజ్జీలు కనిస్తే మనసు అస్సలు ఆగదు. చటుక్కున నోట్లో వేసుకోవాలనిపిస్తుంది. కానీ అలాంటి ఆయిలీ ఫుడ్ తినడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు రావచ్చు. కాబట్టి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా, వర్షం కాలంలో నోటి రుచిగా ఉండే మొక్కజొన్నలు, వాటి నుండి రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలను ఎలా తయారు చేసుకోవచ్చో తెలుసుకుందా పదండి. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు.

ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది. ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది.

మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది.

మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది.



ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు. ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు.

తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకొండి. తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకొండి.

### నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం.. చరిత్ర, ప్రాముఖ్యత,

# ఈ ఏడాది రక్తదాతల దినోత్సవం థీమ్ ఏమిటంటే..



రక్తదానం చేయండి.. ప్రాణదాత కండి ఈ నినాదం గురించి అందరికీ తెలిసిందే. రక్తదానాన్ని గొప్ప దానంగా భావిస్తారు. ఒక యూనిట్ రక్తంముగ్గురు జీవితాలను కాపాడుతుంది. ఇలా రక్తం దానం చేయడం వలన ప్రాణం కాపాడడమే కాదు.. ఆరోగ్యానికి కూడా లాభం. అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో రక్తం అందుబాటులో లేకపోతే.. అది రోగి జీవితానికి ప్రాణాంతకం కావచ్చు. ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రస్తుతం అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్ప దానంగా పరిగణించబడుతుంది. శరీరంలో తగినంత రక్తం లేకపోవడం ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు.. సరైన సమయంలో రక్తం బాధితునికి అందుబాటులో లేకపోతే.. అప్పుడు రోగి జీవితం ప్రమాదంలో పడవచ్చు. అయితే రక్తదానం ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటారు. ఈ రోజు ప్రధాన లక్ష్యం.. ప్రజలలో రక్తదానం గురించి అవగాహన కల్పించడం. కనుక ఈ రోజు ప్రపంచ రక్తదాతల దినోత్సవానికి సంబంధించిన కొన్ని విషయాల గురించి తెలుసుకుందాం. ప్రపంచ రక్తదాతల దినోత్సవం చరిత్ర ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని తొలిసారిగా 2004లో జరుపుకున్నారు. 2005లో 58వ ప్రపంచ ఆరోగ్య సభ దీనిని వార్షిక ప్రపంచ కార్యక్రమంగా ప్రకటించింది. అప్పటి నుంచి రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటున్నారు. జూన్ 14 జీవశాస్త్రవేత్త, వైద్యుడు అయిన కార్ల్ ల్యాండ్‌స్టైనర్ పుట్టినరోజు కూడా. ఆయనను ఆధునిక రక్త మార్పిడి స్థాపకుడు అని పిలుస్తారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025 థీమ్ ప్రతి సంవత్సరం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఒక ప్రత్యేక ఇతివృత్తంతో జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అంటే 2025 సంవత్సరానికి ఇతివృత్తం “రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి: కలిసి మనం అందరం ప్రాణాలను కాపాడుకుందాం”. ఈ సంవత్సరం ఇతివృత్తం రక్తదానం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.

**జగన్నాథునికి వేప పొడిని నైవేద్యంగా ఎందుకు సమర్పిస్తారో తెలుసా..**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం ప్రాముఖ్యత రక్తదానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. జూన్ 14 రక్తదాతలను గౌరవించడానికి అంకితం చేయబడింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం రక్తదానం గురించి అవగాహన పెంచి, రక్తదానం చేయమని ప్రజలను ప్రోత్సహిస్తుంది. రక్తదానం చేయడం వల్ల పేద ధనిక అనే తేడాలేకుండా ప్రమాదంలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చు. ఇక రక్త దానం చేయడం వలన అనేక ఆరోగ్య లాభాలు కూడా ఉన్నాయి. రక్తదానం ద్వారా శరీరంలో కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయి. ఇది హృదయ ఆరోగ్యానికి మంచిది. రక్త దానం చేయడం కూడా ఒక సామాజిక బాధ్యత. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు లేదా రక్తహీనతతో బాధపడుతున్నవారికి మీరు ఇచ్చే రక్తం ఒక వరం.

# అరటి పండు నల్లగా మారితే పారేస్తున్నారా?

# ఆగండి ప్రయోజనాలు తెలిస్తే షాక్ అవుతారు!

సాధారణంగా అరటిపండు అనగానే పచ్చిగా లేదా కొద్దిగా పండిన వాటిని తినడానికే చాలామంది ఇష్టపడతారు. కానీ, బాగా పండి, తొక్క నల్లగా మారిన అరటిపండ్లను పారేయడం చాలామంది చేస్తుంటారు. నిజానికి, నల్ల మచ్చలు ఏర్పడిన లేదా పూర్తిగా పండిన అరటిపండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మీకు తెలుసా? పోషకాలు నిండిన ఈ పండ్లు సులభంగా జీర్ణమవుతాయి. వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పుడు ఒక లుక్కేద్దాం. పండిపోయిన అరటిపండ్లు తినడం సాధారణంగా మంచిదే, కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే, కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. పండిపోయిన అరటిపండ్లు పోషకాలు నిండినవే, చాలా సందర్భాలలో తినడానికి సురక్షితమైనవే. మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి, ముఖ్యంగా మధుమేహం ఉన్నట్లయితే, ఎంత మోతాదులో తీసుకోవాలో చూసుకోవడం మంచిది. ఇలా మెత్తబడిన అరటిపండ్ల ప్రయోజనాలు, తినడం వల్ల కలిగే అనర్థాల గురించి తెలుసుకుందాం..

**సులభంగా జీర్ణం:** అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. దీనివల్ల జీర్ణం చేసుకోవడం చాలా సులభం. బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇది మంచిది.

**యాంటీఆక్సిడెంట్లు అధికం:** బాగా పండిన అరటిపండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

**గుండె ఆరోగ్యానికి మంచిది:** వీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.

**మానసిక ప్రశాంతత:** పండిన అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఎక్కువగా ఉంటుంది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది, తద్వారా ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.

**కండరాల నొప్పుల నుండి ఉపశమనం :** పొటాషియం అధికంగా ఉండటం వల్ల కండరాల నొప్పులు, తిమ్మిర్లను తగ్గించడంలో సహాయపడుతుంది.

**రొట్టెలు, స్మూతీలకు ఉత్తమం:** బాగా పండిన అరటిపండ్లు తీపిగా, మెత్తగా మారతాయి. ఇవి అరటిపండు బ్రెడ్, మఫిన్‌లు, స్మూతీలు వంటి వాటికి చాలా బాగుంటాయి. వాటి సహజ తీపి వల్ల అదనపు చక్కెర వేయాల్సిన అవసరం కూడా ఉండదు.



**ఎప్పుడు తినకూడదు/జాగ్రత్తలు:**

**చక్కెర స్థాయిలు:** అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలనుకునే వారు బాగా పండిన అరటిపండ్లను పరిమితంగా తీసుకోవాలి లేదా వాటికి బదులుగా కొద్దిగా పచ్చిగా ఉన్న అరటిపండ్లను ఎంచుకోవడం మంచిది.

**బరువు తగ్గాలనుకునే వారికి:** బాగా పండిన అరటిపండ్లలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారు వీటిని ఎక్కువగా తీసుకోకపోవడం మంచిది.

**వాసన/శిలీంధ్రం:** పండు పూర్తిగా నల్లగా మారి, పులిసిన వాసన వస్తే, జిగురుగా మారితే లేదా దానిపై శిలీంధ్రం (ఫంగస్/బూజు) కనిపిస్తే వాటిని తినకూడదు.

**లోపల నల్లగా ఉంటే :** తొక్క నల్లగా ఉన్నప్పటికీ, లోపలి గుజ్జు పూర్తిగా నల్లగా, మెత్తగా మారితే వాటిని పడేయడం మంచిది.

### పసుపు పొడిని ఇలా స్టోర్ చేయండి..

# మస్త్ రోజులు నిల్వ ఉంటది..!



వంటగదిలో మనం ప్రతిరోజూ ఉపయోగించే ముఖ్యమైన మసాలా దినుసుల్లో పసుపు పొడి ఒకటి. పసుపు రుచి, రంగుతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. అయితే పసుపు పొడిని ఎక్కువ రోజులు సురక్షితంగా నిల్వ చేయడం కొంచెం కష్టమైన పని. ఎందుకంటే సరిగ్గా నిల్వ చేయకపోతే దానిలో చిన్న పురుగులు, దోమలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పసుపు పొడిని తేమ లేని శుభ్రమైన పరిస్థితుల్లో నిల్వ చేయడం చాలా ముఖ్యం. పసుపు కేవలం వంటకాలకే పరిమితం కాదు. ఇది అనేక ఆరోగ్య లక్షణాలను కలిగి ఉంది. భారతీయ సంప్రదాయంలో పసుపు పవిత్రతకు చిహ్నంగా భావించబడుతుంది. ఇందులో ఉండే కర్క్యూమిన్ అనే సహజ పదార్థం శరీరానికి శక్తిని ఇస్తుంది.. దెబ్బలు, వాపులను తగ్గిస్తుంది. పసుపులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు శరీరాన్ని టాక్సిన్ ల నుండి కాపాడతాయి. ఈ ప్రయోజనాలను పూర్తిగా పొందాలంటే పసుపు పొడిని సరిగ్గా నిల్వ చేయడం తప్పనిసరి. పసుపు పొడిని సురక్షితంగా నిల్వ చేసే మార్గాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలు.. పసుపు పొడిని గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలలో ఉంచాలి. ముఖ్యంగా గాజు సీసాలు ఉత్తమమైనవి. తేమ లేని ప్రదేశం.. పసుపు పొడి ఉంచే ప్రదేశం పూర్తిగా తేమ లేకుండా.. చలికాలంలో తడి పడే చోటు కాకుండా ఉండాలి. పొడి స్పూన్ వాడకం.. పసుపు పొడిని తీసేందుకు తడి లేని స్పూన్ ఉపయోగించాలి. తడి స్పూన్ వాడితే తేమ చేరి పురుగులు వచ్చే అవకాశం ఉంటుంది. చిన్న భాగాలుగా నిల్వ.. ఒకేసారి ఎక్కువ పసుపు పొడిని ఒకే డబ్బాలో ఉంచకుండా చిన్న చిన్న భాగాలుగా విడదీసి వాడటానికి వేర్వేరు డబ్బాలలో నిల్వ చేయడం మంచిది. కొత్తగా తీసిన పసుపు కొమ్ముల్లో మట్టితో కలిసిన చెదలు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని కొన్న వెంటనే శుభ్రంగా కడగాలి. ముందుగా ఒక బౌల్ నిండా నీటిలో వేసి బాగా కదిలిస్తూ చక్కగా కడగాలి మట్టి పూర్తిగా తొలగేలా చూడాలి. అనంతరం ఆ పసుపు తడి లేకుండా ఉండేలా స్పాంజ్ గానీ.. శుభ్రమైన కాటన్ గానీ ఉపయోగించి తుడవాలి. తడి పూర్తిగా పోయేంత వరకు వర్షంలో లేదా తేమ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉంచకూడదు. పసుపు పూర్తిగా ఆరిన తర్వాత వాటిని కాగితం టవల్ తో చుట్టాలి. తర్వాత గాలి చొరబడని ఏర్ టైట్ డబ్బాలో వేసి ఫ్రిజ్ లోని కూరగాయల విభాగంలో నిల్వ చేయాలి. అవసరమైతే ఆ తరువాత వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి జిప్ లాక్ కవర్ లో పెట్టి ఫ్రీజర్ లో కూడా భద్రపరచవచ్చు. ఇలా చేస్తే పసుపు ఎక్కువ రోజులు నాణ్యతతో ఉండే అవకాశం ఉంటుంది. పసుపు పొడి లాంటి మసాలా పదార్థాలను ఎప్పటికీ నేరుగా ఎండ తగిలే ప్రదేశాల్లో ఉంచకూడదు. ఎక్కువ వెలుతురు లేదా వేడి ఉన్న ప్రదేశాల్లో ఉంచితే పసుపు తన అసలైన లక్షణాలను కోల్పోతుంది. రంగు మారిపోవచ్చు, దుర్వాసన రావచ్చు. అందుకే పసుపు పొడిని చల్లగా నీడ ఉన్న ప్రదేశంలో ఉంచడం ఉత్తమం. ఈ సూచనలు పాటిస్తే మీరు ఇంట్లో ఉన్న పసుపు పొడిని.. అలాగే తాజా పసుపును నాణ్యత కోల్పోకుండా ఎక్కువ రోజుల పాటు తాజాగా ఉంచుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాలు పొందడానికి ఇలా నిల్వ చేయడమే ఉత్తమమైన మార్గం.

### డయాబెటిస్‌తో బాధపడుతున్నారా..

# ఈ 6 పానీయాలను అస్సలు తాగకండి..



ఈ మధ్య కాలంలో చాలా మంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు అందరూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అయితే, ఈ సమస్య ఉన్నవారు కొన్ని పానీయాలను తీసుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో జీవనశైలి మారిపోవడం వల్ల చాలా మంది ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందులో ముఖ్యమైనది డయాబెటిస్. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు చాలా మంది ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. మధుమేహం ఒకసారి వస్తే, అది శరీరాన్ని నెమ్మదిగా ప్రభావితం చేస్తుంది. కాబట్టి, ఇలాంటి వారు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. అంతేకాకుండా, కొన్ని పానీయాలు నివారించాలి. ఎందుకంటే ఇవి ఆరోగ్యంగా కనిపించవచ్చు కానీ డయాబెటిస్ ఉన్నవారికి ప్రమాదకరం. కాబట్టి, ఈ 6 పానీయాలను అస్సులు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**తీపిగా ఉన్న టీ :** రోజూ తాగే టీలో ఎక్కువ చక్కెర కలిపితే అది మధుమేహ ప్రమాదాన్ని పెంచుతుంది. పైగా టీలో ఉండే కెఫిన్ కూడా రక్తంలో చక్కెర స్థాయిని పెంచే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, హెర్బల్ టీను మాత్రమే తాగడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆల్కహాల్ :** మధుమేహం ఉన్నవారు కొన్నిసార్లు మద్యం అప్పుడప్పుడు తాగితే ఏం అవుతుందులే అని అనుకుంటారు. కానీ మద్యంలో చక్కెరలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. తరచుగా తాగితే కాలేయం బలహీనమవుతుంది. ఇది రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీసి డయాబెటిస్ రిస్క్‌ను పెంచుతుంది. కాబట్టి, ఆల్కహాల్ పూర్తిగా మానేయడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.


**ఎనర్జీ డ్రింక్స్ :** ఎనర్జీ డ్రింక్స్ లో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, మధుమేహం ఉన్నవారు వీటిని తీసుకోవడం మంచిది కాదు. సహజ శక్తి కావాలంటే మంచి ఆహారం తీసుకోవడం ఉత్తమం.

**సోడాజి :** డయాబెటిస్ ఉన్న వారికి సోడా ప్రమాదకరం. ఎందుకంటే ఇందులో చక్కెర ఎక్కువగా ఉండేలా తయారు చేస్తారు. రోజూ సోడా తాగితే డయాబెటిస్ పెరిగే ప్రమాదం రెట్టింపు అవుతుంది. దానికంటే కొబ్బరినీరు, తాజా నిమ్మరసం తాగడం మంచిది.

**తీపిగా ఉన్న కాఫీ :** విప్డ్ క్రీమ్, స్వీట్ సిరప్ వేసిన కాఫీలు బయట స్టోర్లలో అందుబాటులో ఉంటున్నాయి. ఇవి రుచిగా ఉంటాయి కానీ ఎక్కువగా తాగితే మధుమేహం, మెటబాలిక్ సింద్రోమ్ వంటి సమస్యలు వస్తాయి. మంచి అలవాటు కోసం, తక్కువ చక్కెర కాఫీని తీసుకోండి.

**పండ్ల రసాలు :** తాజా పండ్ల రసాలు ఆరోగ్యంగా అనిపించవచ్చు కానీ.. వీటిలో ఫైబర్ తక్కువగా, చక్కెర ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. కాబట్టి పండ్ల రసం కంటే నేరుగా తినడం మంచిది. డయాబెటిస్ ఉన్నవారు ఏదైనా తాగే ముందు ఆలోచించాలి. ఆరోగ్యంగా అనిపించిన, తీపిగా ఉండే పదార్థాలను జాగ్రత్తగా తీసుకోవాలి. సరైన జీవనశైలి, సరైన ఆహారం మధుమేహాన్ని పూర్తిగా నియంత్రించవచ్చు.

## ఇలా చేస్తే ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు!



ఎనిమిది గంటలైనా కుర్చీలో కూర్చుని కంప్యూటర్‌పై పనిచేస్తూ ఉంటారు. ఇలా ఎక్కువ సేపు కూర్చోవటం వల్ల రకరకాల ఆరోగ్య సమస్యలు వస్తూ ఉంటాయి. ఈ సమస్యలు రాకుండా ఆఫీసులో కూర్చుని చేసే ‘యోగా’ ఇప్పుడిప్పుడే ప్రాచుర్యంలోకి వస్తోంది. అలాంటి యోగాసనాలేమిటో ఏమిటో చూద్దాం...

**విశ్రాంతి కోసం :** ఎక్కువ సేపు కుర్చీలో కూర్చుని పనిచేస్తే ఒక విధమైన అలసట వస్తుంది. ఇది తొలగిపోవటానికి కుర్చీలో కూర్చునే విశ్రాంతి తీసుకొనే ఆసనం ఒకటుంది. కుర్చీలో నడుమును నిటారుగా ఉంచి...అరిచేతులను తొడలపై ఉంచాలి. మూడు నిమిషాలు కళ్లు మూసుకొని దీర్ఘశ్వాసలు తీసుకోవాలి. ఇలా రోజుకు కనీసం రెండు సార్లు చేస్తే అలసట తొలగిపోతుంది.

**నడుము నొప్పి పోవాలంటే :** నడుము నెప్పి పోవాలంటే ముందు ఉన్న డెస్క్‌పై చేతులు ఉంచాలి. తల పైకెత్తి నడుమును ముందుకు వంచాలి. పది సెకన్ల తర్వాత నడమును లోపలికి వంచి తలను డెస్క్ వైపు వచ్చేలా వంచాలి. ఇలా పది సార్లు చేస్తే నడుము నెప్పికి కొంత ఉపశమనం లభిస్తుంది.

**అరచేయి.. మోచేతి నొప్పులు పోవాలంటే :** పిడికిలి బిగించి చేతిని ముందుకు చాపాలి. పిడికిలిని గుండ్రంగా ఎడమవైపునకు.. ఆ తర్వాత కుడివైపునకు తిప్పాలి. ఇలా పది సార్లు చేసిన తర్వాత రెండు చేతులను ముందుకు చాపి అరిచేతి భాగం ముందకు వచ్చేలా వేళ్లను లాక్ చేయాలి. ఇలా చేతులను ముందుకు.. వెనక్కు కదపాలి. ఇలా పది సార్లు చేయాలి. ఈ రెండు ఎక్సర్‌సైజ్‌ల వల్ల చేతుల నెప్పులు తగ్గుతాయి.ద

**తొడ కండరాల కోసం :** ఎక్కువ సేపు కుర్చీలో కదలకుండా కూర్చుంటే తొడ కండరాలు బిగుసుకుపోతాయి. ఈ ఇబ్బందిని తొలగించటానికి కుర్చీలో నిటారుగా కూర్చుని.. ఎడమ కాలి మడమను కుడి కాలి తొడపై పెట్టాలి. ఆ తర్వాత కళ్లు మూసుకొని 7 నుంచి 10 సార్లు దీర్ఘశ్వాసను తీసుకోవాలి. ఇలా చేస్తే తొడ కండరాలపై ఒత్తిడి తొలగిపోతుంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

మంగళవారం 17 - 06 - 2025

## ఒక్క ప్రమాదం రూ. 12వందల కోట్ల బీమా భారం..
# విలవిలలాడుతున్న ఇన్సూరెన్స్ కంపెనీలు



ఒక్క ప్రమాదం 12వందల కోట్ల రూపాయల బీమా క్లెయిమ్‌లకు దారితీయనుంది. నిన్న అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా బోయింగ్ 787డ్రీమ్ లైనర్ విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే కూలిపోయిన ఘటనలో 241 మంది మృత్యువాత పడ్డారు. మృతులకు సంబంధించి బీమా క్లెయిమ్స్ చెల్లింపులు ఇన్సూరెన్స్ కంపెనీలపై భారంగా పరిణమించనున్నాయి. ఈ భారం భారతీయ ఇన్సూరెన్స్ కంపెనీలపై పరిమితంగా ఉండవచ్చు.. యూకే రీఇన్సూరెన్స్ కంపెనీలపై అధిక భారం పడనుంది. 1999లో జరిగిన మాంట్రియల్ కన్వెన్షన్ ప్రకారం, విమాన ప్రయాణీకుల మరణం లేదా గాయం వల్ల కలిగే నష్టానికి అన్ని విమానయాన సంస్థలు ఖచ్చితంగా బాధ్యత వహిస్తాయి. ఫ్లైట్ నష్టం, ప్యాసింజర్, థర్డ్-పార్టీ చెల్లింపులు గ్లోబల్ ఏవియేషన్ ఇన్సూరెన్స్ సెక్టర్‌పై తీవ్రమైన ప్రభావం చూపనుంది. ఎయిర్ ఇండియా ఫ్లైట్ ప్రమాదంలో భారతీయ ఇన్సూరెన్స్ కంపెనీలు, గ్లోబల్ ఇన్సూరెన్స్ కంపెనీలు 120 మిలియన్ డాలర్ల- 150 మిలియన్ డాలర్ల వరకు మన కరెన్సీలో వెయ్యి నుంచి 12వందల కోట్ల రూపాయాలు క్లెయిమ్‌లు ఎదుర్కొననున్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రమాదంలో ధ్వంసమైన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం విలువ 75 మిలియన్ డాలర్ల నుంచి 85 మిలియన్ డాలర్ల వరకు ఉంటుంది. ఏవియేషన్ ఇన్సూరెన్స్‌కు సంబంధించి విమానం మొత్తం నష్టం విలువకు క్లెయిమ్ చేస్తే, అంతే మొత్తం ఇవ్వాల్సి ఉంటుంది. ఇక ప్రమాదంలో చనిపోయిన ప్రతీ ఒక్క ప్రయాణికుడి కుటుంబానికి చెల్లించాల్సిన కోటి రూపాయలు అదనం. ఈ విధంగా ప్రయాణికుల కుటుంబాలకు చెల్లించాల్సిన మొత్తం రూ. 240 కోట్లు అదనంగా ఉంటుంది. విమాన నష్టం, ప్రయాణికులు ఇన్సూరెన్స్ అన్నీ కలిపితే 12వందల కోట్ల భారం తప్పందటున్నారు నిపుణులు.

## ఖర్చే లేకుండా బ్యాంకు ఖాతా..
# ఆ సర్వీసులన్నీ ఫ్రీ..!




భారతదేశంలో బ్యాంకింగ్ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. దేశంలో జనాభా సంఖ్యకు అనుగుణంగా బ్యాంకుల్లో ఖాతాలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే నగదు బదిలీ సంక్షేమ పథకాలు కూడా బ్యాంకుల ద్వారా అందిస్తున్నాయి. అయితే బ్యాంకు ఖాతా నిర్వహణ అనేది ఖర్చుతో కూడకున్నది. అయితే ఎలాంటి ఖర్చు లేకుండా బ్యాంకు ఖాతా ఎలా పొందాలో? తెలుసుకుందాం. బ్యాంక్ ఖాతాలో కనీస బ్యాలెన్స్ నిర్వహించకపోతే జరిమానా విధించడం అనేది పరిపాటిగా మారింది. అయితే జీరో-బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతా తీసుకుంటే ఎలాంటి జరిమానాలు ఉండవని నిపుణులు చెబుతున్నారు. జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతా మీ ఖాతాను ఎటువంటి తప్పనిసరి కనీస బ్యాలెన్స్ లేకుండా ఎటువంటి జరిమానా రుసుము లేకుండా నిర్వహించడానికి మిమ్మల్ని అనుమతిస్తుందని వివరిస్తున్నారు. ఈ ఖాతాలు ఉచిత డెబిట్ కార్డులతో పాటు ఉపసంహరణలు, మొబైల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ మరియు ఆన్‌లైన్ డబ్బు బదిలీలు వంటి ముఖ్యమైన బ్యాంకింగ్ ప్రయోజనాలను అందిస్తాయని పేర్కొంటున్నారు. ఖాతాలో కనీస నగదు లేకపోయినా సాధారణ పొదుపు ఖాతాలు అందించే సేవలను ఆశ్వాదించవచ్చు. ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం ఇలాంటి ఖాతాలను అధికారికంగా బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలు అని పిలుస్తారు. భారతదేశంలోని అనేక అగ్ర బ్యాంకులు ఈ ఖాతాలను అందిస్తున్నాయి. అయితే ఈ ఖాతాల పరిమితుల గురించి తెలుసుకోవడం ముఖ్యం. చాలా బ్యాంకులు పరిమిత సంఖ్యలో ఉచిత లావాదేవీలను అనుమతిస్తాయి. సాధారణంగా నెలలో నాలుగు వరకు ఉండవచ్చు. ఈ పరిమితిని దాటిన తర్వాత బ్యాంక్ మీ జీరో బ్యాలెన్స్ ఖాతాను సాధారణ పొదుపు ఖాతాగా మార్చవచ్చు. దీనికి కనీస బ్యాలెన్స్‌ను నిర్వహించడం అవసరం అవతుంది.

### స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతా

ఏటీటం ద్వారా లేదా బ్యాంకు శాఖలో ఉచితంగా నగదు ఉపసంహరణలు చేయవచ్చు. నెఫ్ట్, ఆర్టీజీఎస్ వంటి ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాల ద్వారా డబ్బును స్వీకరించడానికి ఎలాంటి ఛార్జీలు వర్తించవు. ప్రాథమిక రూపే ఏటీటం -కమ్-డెబిట్ కార్డ్ ఉచితంగా అందిస్తారు. వార్షిక నిర్వహణ రుసుము ఉండదు. ఖాతాల్లో గరిష్టంగా అనుమతించదగిన బ్యాలెన్స్ రూ. 50,000 వరకు ఉంటుంది. నెలకు నాలుగు ఉపసంహరణలు మాత్రమే అనుమతి ఉంటుంది.

### ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఫ్యూచర్ ఫస్ట్ సేవింగ్స్ ఖాతా

భారతదేశంలోని ఎంపిక చేసిన ప్రముఖ సంస్థల నుంచి గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు అందుబాటులో ఉంది. ఉచిత నిధుల బదిలీలు, నెఫ్ట్, ఆర్టీజీఎస్, ఐఎంపీఎస్, ఏటీటం వినియోగం, నగదు డిపాజిట్లు/ఉపసంహరణలు వంటి సేవలు అందుబాటులో ఉన్నాయి. అన్ని బ్యాంకుల్లో అపరిమిత ఏటీఎం లావాదేవీలు చేయవచ్చు. ఆహారం, ప్రయాణం, షాపింగ్‌పై ప్రత్యేకమైన డీల్‌లను అందించే వీసా సిగ్నేచర్ డెబిట్ కార్డ్‌తో వస్తుంది. 35 లక్షల వ్యక్తిగత ప్రమాద కవర్ మరియు 1 కోటి రూపాయల విమాన ప్రమాద బీమాను అందిస్తుంది.

### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు

బేసిక్ ఖాతా దర్వా సేఫ్ డిపాజిట్ లాకర్ సౌకర్యాన్ని పొందే అవకాశం. ఫ్రీ పాస్‌బుక్ సర్వీసుతో పాటు ఏటీఎంలలో ఉచిత నగదు డిపాజిట్లతో పాటు విత్‌డ్రా సేవలు రుపే డెబిట్ కార్డు సేవలు నెలకు 4 వరకు ఉచిత ఉపసంహరణలు, వీటిలో ఏటీఎం లావాదేవీలు, ఆర్టీజీఎస్, నెఫ్ట్, ఐఎంపీఎస్, బ్రాంచ్ ఉపసంహరణలు, నిధుల బదిలీలు, స్టాండింగ్ సూచనలు, ఈఎంఐలు, పీఓఎస్ చెల్లింపులు ఉన్నాయి.

### యాక్సిస్ బ్యాంక్ బేసిక్ సేవింగ్స్ ఖాతా

రూపే డెబిట్ కార్డ్ ఉచితంగా జారీ చేస్తారు. రోజువారీ ఏటీఎం విత్‌డ్రా పరిమితి రూ. 40,000, షాపింగ్ పరిమితి రూ. 1,00,000గా ఉంది. ఉచిత పాస్‌బుక్, నెలవారీ ఇ-స్టేట్‌మెంట్‌లు, ఎస్ఎంఎస్ అలెర్ట్స్ మీకు అనుకూలమైన సమయంలో ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ సేవలను ఆశ్వాదించవచ్చు. అలాగే నగదు డిపాజిట్లపై ఎటువంటి ఛార్జీలు ఉండవు.

## ఐటీ రిటర్న్స్ దాఖలు చేయలేదా?
# ఆ నష్టాలు తప్పవంతే..!




దేశాభివృద్ధికి ఆదాయపు పన్ను చెల్లింపులు చాలా కీలకం. ఇది ప్రభుత్వానికి ప్రాథమిక ఆదాయ వనరుగా ఉంటుంది. ఈ నిధులను జీతాలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రాజెక్టులు, రక్షణ, ఇతర ప్రయోజనాల కోసం చెల్లించడానికి ఉపయోగిస్తారు. ప్రతి పన్ను విధించదగిన సంస్థ ప్రభుత్వానికి తన బకాయిలను చెల్లిస్తుందని నిర్ధారించుకోవడానికి పన్ను చెల్లింపుదారులు పన్ను మొత్తంతో పాటు ఆదాయపు పన్ను రిటర్న్‌లను (ఐటీఆర్) దాఖలు చేయాలి. అయితే ఐటీఆర్ అంటే ఏమిటి? ఇచ్చిన వ్యవధిలోపు ఒక వ్యక్తి దానిని దాఖలు చేయకపోతే ఏమి అవుతుందో? ఓ సారి తెలుసుకుందాం. ఆదాయపు పన్ను రిటర్న్ లేదా ఐటీఆర్ అనేది ఒక నిర్దిష్ట ఆర్థిక సంవత్సరానికి మీ స్థూల పన్ను విధించదగిన ఆదాయాన్ని చూపించే ఫారమ్. పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం, తగ్గింపులు, మినహాయింపులు చెల్లించిన పన్నులను అధికారికంగా వెల్లడించడానికి ఈ ఫారమ్‌ను ఉపయోగిస్తారు. ఫలితంగా ఇది ఇచ్చిన ఆర్థిక సంవత్సరానికి మీ నికర ఆదాయ పన్ను బాధ్యతను నిర్ణయిస్తుంది. పన్ను ఆడిట్‌కు బాధ్యత వహించని వ్యక్తుల కోసం ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడానికి గడువు తేదీ తదుపరి ఆర్థిక సంవత్సరం జూలై 31గా ఉంటుంది. అయితే ఈ గడువు తేదీలోపు మీ ఐటీఆర్‌ను దాఖలు చేయకపోతే, సెక్షన్ 234 ఎఫ్ కింద మీకు రూ. 5,000 ఆలస్య రుసుము విధించే అవకాశం ఉంటుంది. అయితే మీ వార్షిక ఆదాయం రూ. 5 లక్షల కంటే తక్కువ ఉంటే ఆలస్య ఖర్చులు రూ. 1000 కి పరిమితం చేశారు. సెక్షన్ 234ఏ ప్రకారం, మీరు పన్నులు చెల్లించకపోతే మీరు బకాయి ఉన్న పన్ను మొత్తంపై ప్రతి నెలా 1 శాతం వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది. ఈ వడ్డీని మీరు సంబంధిత ఆర్థిక సంవత్సరానికి రిటర్న్ దాఖలు చేసిన రోజు నుండి గడువు తేదీ వరకు లెక్కిస్తారు. రూ. 25,000 దాటిన ఆదాయపు పన్ను బకాయిదారులకు కనీసం 6 నెలలు నుండి 7 సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష, అలాగే జరిమానా విధించవచ్చు. రూ. 25,000 కంటే తక్కువ ఉంటే కనీసం మూడు నెలలు, గరిష్టంగా రెండు సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష, అలాగే జరిమానా విధించవచ్చు. మీరు గడువు తేదీకి ముందు లేదా గడువు తేదీలోపు మీ ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేస్తే మీరు నష్టాలను తదుపరి సంవత్సరాలకు బదిలీ చేయడానికి అనుమతి ఇస్తారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొత్త పన్ను విధానం కింద ప్రతిపాదిత ఆదాయపు పన్ను స్లాబ్‌లను సవరించారు. రూ. 0- రూ. 4 లక్షలు నిల్ టాక్స్, రూ. 4 లక్షలు నుంచి రూ. 8 లక్షలు 5 శాతం, రూ. 8 లక్షలు నుంచి రూ. 12 లక్షలు 10 శాతం, రూ. 12 లక్షలు నుంచి రూ. 16 లక్షలు 15 శాతం, రూ. 16 లక్షలు నుంచి రూ. 20 లక్షలు 20 శాతం, రూ. 20 లక్షలు నుంచి రూ. 24 లక్షలు 25 శాతం, రూ. 24 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ 30 శాతంగా ఉంది.

## ప్రపంచంలో రెండవ అతిపెద్ద బంగారు కేంద్రమైన
# దుబాయ్‌కి గోల్డ్ ఎక్కడి నుంచి వస్తుంది?



దుబాయ్ బంగారం కొనుగోలుకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ మీరు గోల్డ్ సౌక్, గోల్డ్ అండ్ డైమండ్ పార్క్, దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బంగారు ఆభరణాలు, బార్‌లను కొనుగోలు చేయవచ్చు. దుబాయ్‌లో బంగారం చౌకగా ఉండటానికి కారణం పన్ను రహిత కొనుగోళ్లు.. దుబాయ్ అద్భుతమైన బంగారు మార్కెట్లు దాని ప్రపంచ ఆర్థిక రంగానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. దుబాయ్‌కి బంగారం విషయంలో అంతర్జాతీయంగా గుర్తింపు ఉంది. దుబాయ్ ఆధారిత యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రపంచంలోనే అతిపెద్ద, అతి ముఖ్యమైన భౌతిక బంగారు వ్యాపార కేంద్రాలలో ఒకటిగా ఎదిగింది.

**బంగారు దిగుమతులకు ఆఫ్రికా గుండెకాయ:**

దుబాయ్ బంగారు సరఫరాలో ఆఫ్రికా అత్యంత ముఖ్యమైన ప్రాంతం. 2023లో అనేక ఆఫ్రికన్ దేశాలు కి ప్రధాన బంగారు ఎగుమతిదారులుగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా మాలి, ఘనా, గినియా, సూడాన్, దక్షిణాఫ్రికా. ఈ దేశాలు బంగారు నిల్వలతో సమృద్ధిగా ఉన్నాయి. మైనింగ్ వాటిలో చాలా వాటికి కీలకమైన ఆర్థిక స్తంభంగా ఉంది. మాలి, గానా వేగంగా విస్తరిస్తున్న మైనింగ్ రంగాలకు ప్రత్యేకంగా నిలిచాయి. ఈ దేశాలతో బలమైన వాణిజ్య సంబంధాలను ఏర్పర్చుకుంది. బంగారం దిగుమతిని లాజిస్టిక్‌గా సమర్థవంతంగా, వాణిజ్యపరంగా లాభదాయకంగా మార్చింది. గానా నైజీరియా డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సౌత్‌ఆఫ్రికా ఈ దేశాల్లో భారీగా బంగారం తవ్వకాలు జరుగుతాయి. అనధికారిక మార్గాల ద్వారా కూడా బంగారం దుబాయ్‌కి చేరుతుంటుంది. ఇక రష్యా బంగారం ఉత్పత్తిలో ప్రపంచంలో ముందు వరుసలో ఉంది. దుబాయ్‌లోకి ప్రవేశించిన తర్వాత ఈ ఆఫ్రికన్ బంగారంలో ఎక్కువ భాగం భారతదేశం, చైనా వంటి ప్రధాన వినియోగదారు మార్కెట్లకు తిరిగి ఎగుమతి చేస్తుంది. ఆఫ్రికా ప్రాముఖ్యతకు కారణాలు స్పష్టంగా ఉన్నాయి. విస్తారమైన ఖనిజ వనరులు, విస్తరిస్తున్న మైనింగ్ మౌలిక సదుపాయాలు, దుబాయ్ ఆఫ్రికాలోని ఉత్పత్తిదారులకు, ఆసియాలోని వినియోగదారులకు మధ్య కీలకమైన రవాణా కేంద్రంగా పనిచేయడానికి అనుమతించే వ్యూహాత్మక వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. ఇంకా దుబాయ్ బంగారం కొనుగోలుకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ మీరు గోల్డ్ సౌక్, గోల్డ్ అండ్ డైమండ్ పార్క్, దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బంగారు ఆభరణాలు, బార్‌లను కొనుగోలు చేయవచ్చు. దుబాయ్‌లో బంగారం చౌకగా ఉండటానికి కారణం పన్ను రహిత కొనుగోళ్లు. దిగుమతి సుంకాలు లేకపోవడం, బలమైన బంగారు వాణిజ్య కేంద్రం అని బ్యాంక్‌బజార్ నివేదిస్తుంది.

**టర్కీ, స్విట్జర్లాండ్: శుద్ధి, రవాణా కేంద్రాలు**

దుబాయ్ బంగారు పర్యావరణ వ్యవస్థలో టర్కీ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ప్రధానంగా ఉత్పత్తిదారుగా కాదు. ఇది బంగారం శుద్ధి, ట్రాన్స్‌షిప్‌మెంట్ కేంద్రంగా పనిచేస్తుంది. మధ్య ఆసియా ఆఫ్రికా నుండి దుబాయ్‌కు మళ్లించే ముందు స్వీకరిస్తుంది. 2023లో టర్కీ యుఎఇకి గణనీయమైన బంగారు ఎగుమతిదారుగా ఉంది. ఇది ప్రపంచ బంగారు విలువ సరఫరాలో తూర్పు, పశ్చిమాల మధ్య లాజిస్టికల్, భౌగోళిక రాజకీయ వారధిగా దాని పాత్రను ప్రతిబింబిస్తుంది. టర్కీ బాగా స్థిరపడిన శుద్ధి రంగం, యూరప్, ఆసియా, మధ్యప్రాచ్యాలను కలిపే ప్రవేశ ద్వారంగా దాని భౌగోళిక స్థానం కారణంగా టర్కీతో దుబాయ్ సంబంధాలు బలపడ్డాయి. స్విట్జర్లాండ్ బంగారు ఉత్పత్తికి ప్రసిద్ధి చెందకపోయినా ప్రపంచ రిఫైలింగ్ రంగంలోఆధిపత్యం చెలాయిస్తుంది. ఇది ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన బంగారు శుద్ధి కర్మాగారాలకు నిలయంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా బంగారాన్ని దాని స్వచ్ఛమైన రూపాల్లోకి ప్రాసెస్ చేయడానికి బాధ్యత వహిస్తుంది. దుబాయ్‌కు రవాణా చేయబడిన స్విస్-శుద్ధి చేసిన బంగారంలో ఎక్కువ భాగం ఆభరణాల తయారీ, పెట్టుబడి-గ్రేడ్ బులియన్, పారిశ్రామిక అనువర్తనాలకు సిద్ధంగా ఉంటుంది. ఈ శుద్ధి ప్రక్రియ లోహానికి గణనీయమైన విలువను జోడిస్తుంది. దుబాయ్ హై-ఎండ్ వాణిజ్య, రిటైల్ మార్కెట్లలో స్విస్ బంగారాన్ని ప్రత్యేకంగా ఆకర్షణీయంగా చేస్తుంది. దుబాయ్, స్విట్జర్లాండ్ మధ్య సంబంధం విస్తృత బంగారు సరఫరాలో ఒక ముఖ్యమైన భాగం. ఇది అధిక-నాణ్యత, శుద్ధి చేసిన బంగారం ఎమిరేట్‌లోకి వస్తుంది.

**రష్యా ఆంక్షల మధ్య పెరుగుతున్న బంగారం సరఫరా:**

ఇటీవలి సంవత్సరాలలో ఉక్రెయిన్ వివాదం తరువాత పాశ్చాత్య ఆంక్షలకు రష్యా దుబాయ్‌కు బంగారం ఎగుమతులను వేగంగా పెంచింది. యూరప్, ఉత్తర అమెరికాలోని సాంప్రదాయ మార్కెట్లకు లిమిటెడ్ యాక్సెస్‌తో రష్యా తూర్పు వైపు తిరిగింది. వాణిజ్య మార్గాల ద్వారా వెళ్ళే రష్యన్ బంగారం పెరుగుతున్న పరిమాణం భౌగోళిక రాజకీయ పునర్వ్యవస్థీకరణలు ప్రపంచ బంగారు వాణిజ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో వివరిస్తుంది.

**వాణిజ్య ఒప్పందాలు, కొత్త కారిడార్లు:**

వాణిజ్య ఒప్పందాలు కూడా పెద్ద పాత్ర పోషించాయి. భారతదేశంతో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం ఆధారిత బంగారంపై సుంకాలను తగ్గించడానికి అనుమతిస్తుంది. భారతదేశం ఇప్పుడు నుండి 160 టన్నుల వరకు బంగారాన్ని సరైన ధరలకు దిగుమతి చేసుకోవడానికి అనుమతి ఉంది. ఇంతలో బ్రిక్స్ దేశాల పెరుగుదల ముఖ్యంగా సౌదీ అరేబియా వంటి కొత్త దేశాలతో అంటే ప్రపంచ బంగారు వ్యాపారం సాంప్రదాయ పాశ్చాత్య కేంద్రాలను దాటవేసే కొత్త కారిడార్లను ఏర్పరుస్తుంది. స్విట్జర్లాండ్‌లో బంగారాన్ని శుద్ధి చేసి, దుబాయ్‌కి ఎగుమతి చేస్తారు. ఇది రిఫైనింగ్ హబ్‌గా పేరొందింది. ఇంగ్లాండ్ / యూకే లండన్ గోల్డ్ మార్కెట్ ద్వారా శుద్ధి చేసిన బంగారం పంపిణీ చేస్తారు. దుబాయ్‌కు ఇంత బంగారం ఎందుకు వస్తుంది? తక్కువ రెగ్యులేషన్ సులభమైన దిగుమతి విధానాలు నగదు లావాదేవీలకు అనుకూలత వెయ్యికంటే ఎక్కువ బంగారు వ్యాపార సంస్థలు ధరల లోటుపాట్లు లేకపోవడం

# మీరు రైలు లేదా కోచ్‌ను బుక్ చేసుకోవాలనుకుంటున్నారా? ఇలా చేయండి



రైలు బోగిని ఎప్పుడు పడితే అప్పుడు బుక్ చేసుకోవడానికి కుదరదు. మీ ప్రయాణ తేదీకి 6 నెలలు ముందే రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. కొన్నిసార్లు నెలరోజుల ముందు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అయితే రైలు బోగి బుక్ చేసుకునే సమయంలో.. చాలా మంది వివాహాలు, ఇతర టూర్లకు వెళ్లే ముందు అందరికి కలిసి ఒకే వాహనం మాట్లాడుకుని వెళ్తారు. అందరు ఒకే గ్రూపుగా ప్రయాణం చేయడం వల్ల ఒకే వాహనం అద్దెకు తీసుకుని వెళ్తుంటారు. ఇక రైలు ప్రయాణం విషయానికొస్తే కొందరు గ్రూప్‌గా వెళ్లినా విడివిడిగా రైలు టికెట్ బుకింగ్ చేసుకుని వెళ్తారు. ఇలా విడివిడిగా టికెట్స్ బుకింగ్ చేసుకోవడం వల్ల అందరికి ఒకే బోగిలో సీటు వచ్చే అవకాశం ఉండదు. ఒక్కోచోట సీటు రిజర్వ్ అవుతాయి. కానీ గ్రూప్‌గా కలిసి టికెట్లు బుక్ చేసుకుని అందరికి ఒకే బోగిలో సీటు దొరిగే అవకాశాలు ఉంటాయి. లేదా రైలు బోగిని మొత్తం బుక్ చేసుకుంటే మరి మంచిది. మరి చాలా మంది ఉంటే ఒకేసారి బోగిని బుక్ చేసుకోవడం తెలియకపోవచ్చు. గ్రూప్ టికెట్ బుకింగ్ ఎలా బుక్ చేసుకోవాలో, దాని నియమ నిబంధనలు ఏంటో తెలుసుకుందాం..

**గ్రూప్ టికెట్ బుకింగ్ ఇలా?**

ముందుగా మీరు వెబ్ సైట్‌కి వెళ్లాలి. అక్కడ మీ యూజర్ నేమ్, పాస్ వర్డ్‌తో లాగిన్ కావాల్సి ఉంటుంది. అందులో మీరు మొత్తం రైలును బుక్ చేసుకోవాలనుకుంటున్నారో లేదా కోచ్ ను బుక్ చేసుకోవాలనుకుంటున్నారో అనే ఆప్షన్ కనిపిస్తుంది. అక్కడ మీ అవసరాన్ని బట్టి ఎంచుకోండి. అలాగే ప్రయాణ తేదీ? ఏ స్టేషన్‌లో ఎక్కాలని అనుకుంటున్నారు? ఏ స్టేషన్‌లో దిగాలనుకుంటున్నారో ఆప్షన్ ఎంచుకోవాల్సి ఉంటుంది. అలాగే ప్రయాణికుల సంఖ్యను నమోదు చేయాల్సి ఉంటుంది. ఏసీ కోచ్ కావాలా నాన్ ఏసీ కోచ్ కావాలో కూడా ఎంపిక చేసుకోవాలి. తర్వాత రిఫరెన్స్ నెంబర్ కనిపిస్తుంది. దాని సాయంతో ఆరు రోజుల్లోపు రిజిస్ట్రేషన్ మొత్తాన్ని చెల్లించాలి. చెల్లింపు పూర్తయ్యాక మీ బుకింగ్ నిర్ధారిస్తూ ఒక ఎఫ్‌టీఆర్ నెంబర్ వస్తుంది. అప్పుడు మీ బుకింగ్ కన్ఫర్మ్ అయినట్లు మెసేజ్ వస్తుంది.

**ఎంత చెల్లించాలి?**

ఏడు రోజుల టూర్ కోసం మీరు ఒక కోచ్‌ను బుక్ చేసుకుంటే రిజిస్ట్రేషన్‌కు 50,000 ఖర్చు పెట్టాలి. అలాగే 18 కోచులు ఉన్న మొత్తం రైలునో బుకింగ్ బుక్ చేసుకోవాలంటే వారం రోజులకు దాదాపు రూ.9 లక్షల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రైలు కోచ్‌లు 18కి మించి ఉంటే ఒక్కొక్క కోచ్ కు 50 వేల రూపాయలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. 18 కంటే తక్కువ కోచ్ లు ఉన్న రైలు బోగిని ఎంచుకుంటే కూడా దానికి రూ.9 లక్షల వరకు కట్టాల్సి ఉంటుంది. ప్రస్తుతం గ్రూప్ టికెట్ బుకింగ్‌లో భాగంగా 50 నుండి 100 మంది వరకే %×=జుజ% అనుమతి ఇస్తుంది. దీనికి తగిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని గుర్తించుకోండి. అయితే ఇంకో విషయం ఏంటంటే రైలు బోగిని ఎప్పుడు పడితే అప్పుడు బుక్ చేసుకోవడానికి కుదరదు. మీ ప్రయాణ తేదీకి 6 నెలలు ముందే రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. కొన్నిసార్లు నెలరోజుల ముందు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అయితే రైలు బోగి బుక్ చేసుకునే సమయంలో ఛార్జీలు కూడా మారవచ్చని గమనించండి.

# పొదుపుతో ఉన్నత భవిష్యత్‌కు మలుపు.. విద్యార్థి దశ నుంచి పాటించాల్సిందే..!

పెరుగుతున్న ఖర్చులు, అవసరాల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పొదుపు బాట పట్టాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మెరుగైన ఆర్థిక భవిష్యత్ కోసం కచ్చితంగా ప్రతి ఒక్కరూ వీలైనంత మేరకు పొదుపు చేయాలన సూచిస్తున్నారు. అలాగే విద్యార్థి దశ నుంచే పొదుపు మార్గంలో పయనించాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థి దశ నుంచే సొమ్ము ఎలా పొదుపు చేయాలో? ఓ సారి తెలుసుకుందాం. విద్యార్థులకు ఆర్థిక నిర్వహణ అనేది చాలా కష్టతరమైన విషయం. పరిమిత ఆదాయం, స్థిరమైన ఖర్చులు, ఖర్చు చేయాలనే కోరిక వంటి వాటితో పొదుపు చాలా కష్టం అవుతుంది. అయితే ఆన్‌లైన్ సాధనాలు, కొన్ని తెలివైన ఎంపికల సహాయంతో పొదుపు అలవాట్లను పెంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. విద్యార్థులు తమ ఆన్‌లైన్ పొదుపు ప్రయాణాన్ని ప్రారంభించడానికి తెలిపే చిట్కాలను తెలుసుకుందాం.

**ఇంట్లోనే తినడం**

క్రమం తప్పకుండా బయట తినడం వల్ల మీరు అనుకున్న దానికంటే వేగంగా మీ బడ్జెట్ ఖర్చవుతుంది. ఇంట్లో తయారు చేసిన భోజనం ఆరోగ్యకరమైనది మాత్రమే కాదు. చాలా చౌకైనది కూడా. కాబట్టి ఈ విషయాన్ని భోజనాన్ని ప్లాన్ చేసుకోవడానికి, స్మార్ట్‌గా షాపింగ్ చేయడానికి ఉచిత రెసిపీ వెబ్‌సైట్‌లు లేదా యాప్‌లను ఉపయోగించండి. మీరు హాస్టల్ లేదా పీజీలో నివసిస్తున్నప్పటికీ మీరే భోజనం వండుకుంటే మీ నెలవారీ ఖర్చులో పెద్ద తేడాను గమనించవచ్చు.

**బడ్జెట్**

మీరు పొదుపు చేసే ముందు, మీ డబ్బు ఎక్కడికి పోతుందో తెలుసుకోవాలి. మీ ఆదాయం (భత్యం, పార్ట్-టైమ్ ఉద్యోగం, మొదలైనవి), ఖర్చులను (అద్దె, ఆహారం, ప్రయాణం, వినోదం) జాబితా చేయాలి. మీ ఖర్చులను ట్రాక్ చేయడానికి గూగుల్ షీట్‌లు లేదా ఇతర యాప్‌ల వంటి సాధనాలను ఉపయోగించాలి. మీ అలవాట్లను తెలుసుకున్న తర్వాత అధిక ఖర్చును నివారించడానికి నెలవారీ పరిమితులను సెట్ చేసుకోవాలి.

**పొదుపు ఖాతా**

విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పొదుపు ఖాతాను ఎంచుకోండి. చాలా బ్యాంకులు హిడెన్ చార్జెస్ లేకుండా ఆన్‌లైన్ జీరో-బ్యాలెన్స్ ఖాతాలను అందిస్తున్నాయి. కొన్ని మీ బ్యాలెన్స్‌పై వడ్డీని కూడా ఇస్తాయి. ప్రత్యేక ఖాతాను కలిగి ఉండటం వల్ల మీరు ఖర్చు చేయకుండా పొదుపు చేయడానికి ప్రోత్సహిస్తారు. అత్యవసర పరిస్థితులకు లేదా భవిష్యత్తు అవసరాలకు ఆర్థిక పరిపుష్టిని నిర్మించడంలో సహాయపడుతుంది.

**బడ్జెటింగ్ యాప్‌లు**

సాంకేతికత మీరు ట్రాక్‌లో ఉండటానికి సహాయపడుతుంది. బడ్జెటింగ్ యాప్‌లు మీ ఖర్చులను వర్గీకరించడానికి, ఖర్చులను ట్రాక్ చేయడానికి, మీరు ఎక్కడ తగ్గించుకోవచ్చో చూపించడానికి సహాయపడతాయి. కొన్ని యాప్‌లు పొదుపు లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, అలాగే మీ బడ్జెట్‌ను అదుపులో ఉంచడానికి రిమైండర్‌లను పంపడానికి కూడా మిమ్మల్ని అనుమతిస్తాయి.

**పొదుపులను ఆటోమేట్ చేయడం**

పొదుపు ఆటోమెటిక్‌గా జరిగినప్పుడు సులభం అవుతుంది. ప్రతి వారం లేదా నెలకు మీ ప్రధాన ఖాతా నుంచి మీ పొదుపు ఖాతాకు ఆటో-బదిలీని సెటప్ చేయాలి. ఒకేసారి రూ. 100 అయినప్పటికీ




అది కాలక్రమేణా పెరుగుతుంది. దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేకుండా స్థిరంగా ఉండడానికి ఆటోమేషన్ మీకు సహాయపడుతుంది.

**తగ్గింపుల ప్రయోజనాలు**

విద్యార్థిగా ఉండడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అనేక వెబ్‌సైట్‌లు, యాప్‌లు స్ట్రీమింగ్ సేవలు, సాఫ్ట్‌వేర్, దుస్తులు, ఆహార డెలివరీ మరియు మరిన్నింటిపై విద్యార్థుల డిస్కౌంట్‌లను అందిస్తాయి. మీరు చెల్లించే ముందు బ్రాండ్‌కు విద్యార్థి ఆఫర్ ఉందో లేదో ఎల్లప్పుడూ తనిఖీ చేయడం ఉత్తమం.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

మంగళవారం 17 - 06 - 2025



## ఇప్పుడు అంతా నవ్వుతున్నారు.. కాని రాబోయేది మాత్రం వణుకు పుట్టిస్తుంది..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ , దర్శకుడు మారుతీ కలయికలో రూపొందుతున్న చిత్రం 'రాజా సాబ్'. భారీ అంచనాల నడుమ రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మూవీ రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించగా, రాజా సాబ్ టీజర్ ను జూన్ 16న ఉదయం 10:52 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక తాజాగా ప్రభాస్, మారుతీ, థమన్, రామజోగయ్య శాస్త్రి కలిసి మ్యూజిక్ రూమ్ లో కూర్చొని నవ్వుతున్న పిక్ షేర్ చేసిన చిత్ర బృందం ఇప్పుడు అందరూ నవ్వుతున్నారు. కానీ రాబోయేది మీ వెన్నులో వణుకు పుట్టిస్తుంది అనే క్యాప్షన్ యాడ్ చేసింది. ఈ పిక్ అభిమానులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. డిసెంబరు 5న రాజా సాబ్ సినిమాని థియేటర్ లో తీసుకువచ్చే ప్లాన్ చేస్తున్నారు. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించిన కొన్ని కీలక సన్నివేశాలను హైదరాబాద్ శివార్లో చిత్రీకరించారు. ప్రభాస్ తొలిసారిగా థ్రిల్లర్ సినిమాలో నటిస్తుండడంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. మారుతి తన మార్క్ తో ఒకవైపు నవ్విస్తూనే, మరోవైపు భయపెట్టేవిధంగా కథను రాసుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం చిత్రానికి సంబంధించిన పోస్ట్-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతుండగా, రీసెంట్‌గా చిత్ర టీజర్ లీక్ అయింది. లీక్ అయిన టీజర్ వీడియో సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. వెంటనే 'రాజా సాబ్' టీమ్ అప్రమత్తమైంది. టీజర్ ఎలా లీక్ అయ్యిందనే దానిపై మేకర్స్ లోతుగా ఆరా తీస్తున్నారు. వీడియోను మరింత విస్తృతంగా వ్యాప్తి చెందకుండా తక్షణమే జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ ఘటనపై మేకర్స్ అధికారికంగా స్పందించారు. 'రాజా సాబ్' మూవీ టీం ఎక్స్ అకౌంట్ ద్వారా ఓ హెచ్చరిక విడుదల చేస్తూ, ఈ చిత్రానికి సంబంధించిన ఏదైనా లీక్ వీడియోలు లేదా కంటెంట్‌ను పంచుకుంటే సంబంధిత సోషల్ మీడియా అకౌంట్లు సస్పెండ్ చేయబడతాయి. అలాగే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. అభిమానులు, ప్రేక్షకులు ఈ విషయంలో సహకరించాలని, తర్వలోనే బాధ్యతాయూతంగా సెలబ్రేట్ చేసుకొందాం అని పేర్కొన్నారు.


## సినిమాను నిజజీవితంతో ఎందుకు పోలుస్తారు





అగ్ర నటుడు కమల్ హాసన్ దిగ్గజ దర్శకుడు మణిరత్నం కాంబినేషన్‌లో వచ్చిన 'థగ్ లైఫ్' మూవీ ఈ నెల 5వ తేదీన విడుదల కాగా ఈ సినిమాలోని తన పాత్రకు నెగెటివ్ కామెంట్స్ రావడంతో హీరోయిన్ త్రిష తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. ఇందులో ఇంద్రాణి పాత్రలో త్రిష నటించగా, ఈ పాత్రపై సోషల్ మీడియాలో ట్రోల్స్ వస్తున్నాయి. దీనిపై త్రిష స్పందిస్తూ, 'మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన 'పొన్నియిన్ సెల్వన్' మూవీలోని 'కుందవై' పాత్రను అమితంగా ఇష్టపడ్డారు. ఈ పాత్ర నాకు ఎంతో పేరు తెచ్చిపెట్టింది. నా కెరీర్‌లో ఒక ముఖ్యపాత్రగా మారింది. కానీ, 'థగ్ లైఫ్' మూవీలో ఇంద్రాణి పాత్రపై విమర్శలు గుప్పిస్తున్నారు. కమల్, శింబుల పాత్రలతో సాగే నా క్యారెక్టర్‌ను కొందరు అసభ్య పదజాలంతో ట్రోల్స్ చేస్తున్నారు. మరికొందరు మలయాళ బిట్ సినిమాలతో పోల్చుతున్నారు. ఇది ఒక సినిమా.. ఒక పాత్ర. దర్శకుడు చెప్పినట్టుగా నటించాను. మణిరత్నం - కమల్ కాంబోపై ఘాటైన విమర్శలు మంచిదా? నేను ఏం చేశాను? సోషల్ మీడియా వైపు చూడాలంటేనే భయం వేస్తోంది. సినిమాను నిజ జీవితంతో ఎందుకు పోలుస్తారు?' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, 'థగ్ లైఫ్'కు నెగెటివ్ కామెంట్స్ రావడానికి కథ, స్క్రీన్ ప్లే సరిగా లేకపోవడంతో ప్రేక్షకులను తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిందన్న చర్చ సాగుతోంది.

## బాలయ్య కాళ్లు మొక్కిన స్టార్ హీరోయిన్..
# ఉలిక్కిపడ్డ నందమూరి నటసింహం



ప్రముఖ సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ..నటి సంయుక్తతో కలిసి ఏలూరు నగరంలో సందడి చేశారు. ఏలూరు నగరంలోని బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ నగల దుకాణాన్ని ప్రారంభించిన బాలయ్య తన తాజా చిత్రం అఖండ 2 గురించి కూడా మాట్లాడారు. మూవీ నిర్మాణం పూర్తి అయిందని, చిత్రం చాలా బాగా వచ్చిందని తెలియజేశారు. ఇటీవలే విడుదలైన టీజర్ కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. ఈ మూవీ సెప్టెంబర్ 25న విడుదల అవుతుందని ఆయన వెల్లడించారు. అయితే బాలయ్యని చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు అక్కడికి తరలిరావడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. కాగా ఈ సందర్భంగా బాలకృష్ణ కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకుంది సంయుక్తమీనన్. బాలయ్య ఆమెను దీర్ఘాయుష్మాన్ భవ అని దీవించారు. వేరే వారితో బాలయ్య మాట్లాడుతుండగా, వెనక నుండి బాలయ్య కాళ్లు మొక్కింది సంయుక్త.. ఆ సమయంలో బాలయ్య ఒక్కసారి ఉలిక్కిపడ్డట్టు కనిపించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక ఈ మధ్య బాలయ్య హవా ఏ రేంజ్‌లో ఉందో మనం చూస్తూనే ఉన్నాం. నటుడిగా, రాజకీయ నాయకుడిగా, హోస్ట్ గా అదరగొడుతున్నారు. కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గకుండా సినిమాలు చేస్తున్న బాలయ్య వరుస విజయాలు అందుకుంటున్నారు. మాస్ యాక్షన్ చిత్రాలతో బాక్సాఫీస్ షేక్ చేస్తున్నారు. ఒక్కో సినిమాకు రూ.50 కోట్లకు పైగా వసూళ్లు రాబడుతూ.. నందమూరి లెగసీని చెక్కు చెదరకుండా కాపాడుతున్నారు నందమూరి నటసింహం. ఇటీవల వరుసగా 4 సినిమాలతో రూ.100 కోట్లపైగా కలెక్షన్స్ రాబట్టిన బాలయ్య ఇప్పుడు అఖండ 2 చిత్రంతో సరికొత్త రికార్డులు నెలకొల్పేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇక ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ భూషణ్ అవార్డ్ సైతం స్వీకరించారు నందమూరి బాలయ్య.

## ఆ డైరెక్టర్ నన్ను ముంబైకి రమ్మన్నాడు..
# నాకు భయమేసింది: కోర్ట్ మూవీ జాబిల్లి



మొదటి సినిమాతోనే హిట్ అందుకోవాలంటే ఎంతో అదృష్టముండాలి. అందరికీ ఇది సాధ్యం కాదు. అయితే ఎంట్రీ సినిమాతోనే అదరగొట్టేసింది శ్రీదేవి అప్పాల. కాకినాడకు చెందిన ఈ అమ్మాయి సోషల్ మీడియా రీల్స్ తో బాగా ఫేమస్ అయ్యింది. ఆమె ట్యాలెంట్ ను గమనించిన కోర్టు సినిమా డైరెక్టర్ రామ్ జగదీష్ కోర్టు సినిమా ఆడిషన్స్ కు పిలిచాడు. అక్కడ కూడా శ్రీదేవి తన ట్యాలెంట్ తో డైరెక్టర్ ను మెప్పించి కోర్టు సినిమా సెట్ లోకి అడుగు పెట్టింది నేచురల్ స్టార్ నాని నిర్మాతగా మారి తెరకెక్కించిన సినిమా కోర్ట్.. ఫోక్సో చట్టం నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకు రామ్ జగదీష్ తొలిసారి దర్శకత్వం వహించారు. నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌లో ప్రశాంతి తిపిర్నేనితో కలిసి నిర్మించారు. ప్రియదర్శి పులికొండ, హర్ష్ రోషన్, శ్రీదేవి ప్రధాన పాత్రల్లో నటించారు. నాని బ్యానర్‌లో వచ్చిన "అ!", "హిట్ 1", "హిట్ 2" వంటి సినిమాల మాదిరిగానే, "కోర్ట్" కూడా కంటెంట్ బేస్డ్ మూవీగా పేరు తెచ్చుకుంది. కాగా ఈ సినిమాలో ప్రధాన పాత్రలో నటించిన హర్ష్ రోషన్ చాలా సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా చేశాడు. ఇక కోర్ట్ సినిమాలోనూ తన నటనతో ఆకట్టుకున్నాడు రోషన్ . అలాగే ఈ సినిమాలో మరో ప్రధాన పాత్రలో నటించిన శ్రీదేవి కూడా తన నటనతో పేక్షకులను కట్టిపడేసింది. తొలి సినిమా అయినా ఈ చిన్నది.. చక్కటి అభినయాన్ని కనబరిచింది. శ్రీదేవి ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతూ ఈ సినిమాలో నటించడం విశేషం. కోర్ట్ సినిమా తర్వాత ఈ చిన్నది పలు టీవీ షోల్లో, గేమ్ షోల్లో పాల్గొంటూ సందడి చేస్తుంది. ఇన్ స్టా గ్రామ్ లో రీల్స్ చేస్తూ శ్రీదేవి హీరోయిన్ గా ఛాన్స్ అందుకుంది. కాగా శ్రీదేవి తనకు బాలీవుడ్ నుంచి ఆఫర్ వచ్చిందని తెలిపింది. శ్రీదేవి మాట్లాడుతూ.. ఓ బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ తనకు ఆఫర్ ఇచ్చాడని తెలిపింది. ఒక బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ తనకు ఓ పాట పడాలని చెప్పాడట.. ఒక కవర్ సాంగ్ తనతో కలిసి పడాలని చెప్పాడట. అందుకోసం ముంబై రావాలి అని చెప్పడంతో తాను భయపడ్డాను అని తెలిపింది. షూట్ కోసం ముంబై రావాలి అని చెప్పడంతో తాను భయపడిపోయానని.. తాను వెళ్ళలేదు అని చెప్పుకొచ్చింది శ్రీదేవి. ఇక కోర్ట్ సినిమా మంచి విజయం సాధించడంతో ఈ చిన్నదానికి టాలీవుడ్ లో మంచి ఆఫర్ వస్తున్నాయని తెలుస్తుంది.

## ఈ నటుడి భార్య ఇండస్ట్రీలో తోపు నటి.. విలన్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్.. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ?





టాలీవుడ్ ఇండస్ట్రీలో సీనియర్ నటుడిగా వరుస సినిమాలతో అలరిస్తున్నారు మురళిశర్మ. యంగ్ హీరోహీరోయిన్లుగా తండ్రిగా, సహాయ నటుడిగా కనిపిస్తూనే అటు విలన్ పాత్రలతోనూ అదరగొట్టేస్తున్నారు. కానీ మీకు తెలుసా.. ? ఈ నటుడి భార్య సైతం ఇండస్ట్రీలో తోపు నటి. ముఖ్యంగా విలన్ పాత్రలతో అదరగొట్టేస్తుంది. తెలుగు సినిమాల్లో చాలా మంది క్యారెక్టర్ ఆర్టిస్టులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. తక్కువ సమయంలోనే నటీనటులుగా తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వైవిధ్యమైన పాత్రలలో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఎలాంటి పాత్రలలోనైనా ఒదిగిపోయే నటుడు మురళిశర్మ. ఎన్నో అద్భుతమైన పాత్రలలో నటించి సహజ నటనతో ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. నటుడిగా, విలన్ పాత్రలతో మెప్పించిన మురళి శర్మ.. తండ్రి పాత్రలలో తన నటనతో అడియన్స్ హృదయాలను గెలుచుకున్నారు. తెలుగులో అల్లు అర్జున్ నటించిన అల వైకుంఠపురంలో సినిమాలో ఆయన నటన సినిమాకే హైలెట్. ఆ తర్వాత ఎన్నో చిత్రాల్లో విభిన్న పాత్రలు పోషించి తెలుగువారికి దగ్గరయ్యారు. తెలుగులో ఇప్పుడు టాప్ యాక్టర్స్ లో ఆయన ఒకరు. అయితే ముందుగా టీవీ సీరియల్స్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన మురళి శర్మ.. ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. తెలుగులో సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన అతిథి సినిమాలో విలన్ పాత్రతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టారు. ఈ మూవీతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇప్పటికీ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరిస్తున్నారు. కానీ మీకు తెలుసా.. ? మురళీ శర్మ సతీమణి సైతం తోపు నటి. అవును.. హిందీలో ఇప్పుడు అనేక సీరియల్స్ చేస్తుంది. మురళీ శర్మ భార్య పేరు అశ్విని కల్ శేఖర్. అల్లు అర్జున్, తమన్నా కాంబోలో వచ్చిన బద్రినాథ్ సినిమాలో విలన్ సర్కార్ భార్యగా కనిపించింది. ఈ సినిమాతో ఆమెకు తెలుగులో మంచి క్రేజ్ వచ్చింది. ఇప్పుడు మరాఠీ, హిందీ సినిమాలు, సీరియల్స్ చేస్తున్నారు. తెలుగులో బద్రినాథ్, నిప్పు సినిమాలతోపాటు మోహబూబా చిత్రంలోనూ కనిపించారు. ప్రస్తుతం హిందీ బుల్లితెరపై బిజీగా ఉన్నారు.





## కలర్ ఫోటో సినిమాను మిస్ చేసుకున్న హీరోయిన్.. ఇప్పటికీ బాధపడుతుందట..



ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై భారీ విజయాన్ని సాధించిన సినిమా కలర్ ఫోటో. డైరెక్టర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. బలమైన కంటెంట్, సహజమైన నటనతో అడియన్స్ హృదయాలను గెలుచుకుంది. అంతేకాకుండా ఉత్తమ సినిమాగా జాతీయ అవార్డ్ అందుకుంది. కలర్ ఫోటో.. టాలీవుడ్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన చిన్న సినిమాల్లో ఇది ఒకటి. యంగ్ హీరో సుహాస్ నటించిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. 2020లో నేరుగా ఓటీటీలో విడుదలై విపరీతమైన వ్యూస్ సంపాదించుకుంది. అమృతా ప్రొడక్షన్స్, లౌక్యా ఎంటర్టైన్మెంట్ బ్యానర్స్ పై సాయి రాజేశ్, బెన్ని ముప్పానేని సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాకు సందీప్ రాజ్ దర్శకత్వం వహించారు.ఈ సినిమాతో సుహాస్ హీరోగా తెలుగు తెరకు పరిచయం కాగా.. యంగ్ హీరోయిన్ చాందినీ చౌదరీ కథానాయికగా కనిపించింది. ఇందులో వీరిద్దరి నటన ప్రేక్షకులను కట్టిపడేసింది. అలాగే సునీల్, వైవా హర్ష యాక్టింగ్ గురించి చెప్పక్కర్లేదు. 1990లలో మచిలిపట్నం నేపథ్యంలో ఓ సాధారణ యువకుడి జీవిత కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు ఇప్పటికీ ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అయితే ఈసినిమాను ఓ హీరోయిన్ చేతులారా మిస్ చేసుకుందట.. ఈ హిట్ మూవీని మిస్ అయినందుకు ఆ హీరోయిన్ ఇప్పటికీ బాధపడుతున్నానని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా ? తనే అచ్చ తెలుగమ్మాయి ప్రియా వడ్లమాని. ఈ పేరు చెబితే గుర్తుపట్టడం కష్టమే. కానీ హుషారు మూవీ హీరోయిన్ అంటే టక్కున గుర్తుపట్టేస్తారు. 2018లో వచ్చిన ప్రేమకు రెయిన్ చెక్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత శుభలేఖలు, హుషారు సినిమాల్లో నటించింది. అయితే హుషారు సినిమాతో ఈ బ్యూటీకి గుర్తింపు వచ్చింది. ఈ మూవీతోనే ఈ అమ్మడి క్రేజ్ మారింది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే తనకు కెరీర్ తొలినాళ్లల్లోనే కలర్ ఫోటో సినిమా ఛాన్స్ వచ్చిందని.. కానీ అప్పట్లో సరిగ్గా గైడ్ చేసేవారు లేకపోవడంతో ఆ సినిమా చేయాలేకపోయినట్లు తెలిపింది. పల్లెటూరి అమ్మాయి పాత్రకు నేను సెట్ కాను అని తన ఫ్యామిలీ భావించిందని అందుకే ఆ మూవీని మిస్ అయినట్లు తెలిపింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332